


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 20 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 60 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఖమ్మం గుమ్మాన "తిరంగ" రెపరెప.. జాతీయవాదంతో పెల్లుబికిన నగరం..



# పౌరుషం కలిగిన నాయకురాలు ఇందిరాగాంధీ..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మే 19 (అక్షరం న్యూస్)**
పెహల్గామ్‌లో ఉగ్రదాడి అనంతరం తదితర పరిణామాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. పౌరుషం కలిగిన నాయకురాలు ఇందిరాగాంధీ అని.. పేర్కొన్నారు.. పాకిస్తాన్‌తో తాజా యుద్ధం నేపథ్యంలో 50 ఏళ్ల తర్వాత కూడా ఇందిరాగాంధీ వంటి నాయకురాలి అవసరాన్ని ప్రజలు గుర్తించారని పేర్కొన్నారు. ఈ రాజ్యమే ఇందిరమ్మ రాజ్యమంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై కొందరు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. సోషల్ మీడియా ద్వారా విషప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కానీ నిజాలు ఆలస్యంగా అయినా ప్రజలు తెలుసుకుంటారన్నారు. సన్నబియ్యం తీసుకుంటున్న ఆడబిడ్డలు, ఉద్యోగాలు పొందిన యువత ఈ ప్రభుత్వానికి అండగా ఉంటారని సీఎం అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులతో కలిసి 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు వ్యాఖ్యలు చేశారు.

కడుపు నిండా విషం పెట్టుకుని రాష్ట్ర ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని.. వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎవరు ఎలాంటి విష ప్రచారం చేసినా..ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారంటూ సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ప్రతిఊరులో ఒకరిద్దరు సన్నాసులు ఉన్నంతమాత్రాన ఊరు పాడవుతుందా? అని ప్రశ్నించారు.

నల్లమల అంటే ఒకప్పుడు వెనకబడిన ప్రాంతమని.. పాలమూరు, నల్లమల

మిగతా 2లో..



# హైదరాబాద్‌లో ఉగ్రకుట్ర భగ్నం.

## వెలుగులోకి సంచలన విషయాలు..



**హైదరాబాద్, మే 19 (అక్షరం న్యూస్)**
హైదరాబాద్‌లో భారీ పేలుళ్ల కుట్రను ఏపీ, తెలంగాణ పోలీసులు భగ్నం చేశారు. పేలుళ్ల కోసం ఐసిస్ వేసిన స్కెచ్‌ను చాకచక్యంగా చేధించారు. విజయనగరం టూ హైదరాబాద్‌కు చేపట్టిన ఆపరేషన్ బ్లాస్ట్‌ను పోలీసులు భగ్నం చేయడం తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపింది. అటు.. హైదరాబాద్ పేలుళ్ల కుట్ర బట్టబయలు కావడంతో విజయనగరం ఉలిక్కిపడింది. కుట్రకు ప్లాన్ చేసిన సిరాజ్.. విజయనగరంలో అరెస్ట్ అవడంతో షేక్ అయింది. విజయనగరానికి చెందిన సిరాజ్ ఇచ్చిన సమాచారంతో హైదరాబాద్‌కు చెందిన సమీర్ అనే వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకోవడం సంచలనం సృష్టించింది. సమీర్‌ను హైదరాబాద్ నుంచి విజయనగరం తరలించారు. కోర్టు అనుమతితో ఇద్దర్నీ కస్టడీకి తీసుకుని విచారించనున్నారు పోలీసులు.

దేశంలో ఎక్కడ ఉగ్రనీడలు బయటపడినా.. దాని లింకులు హైదరాబాద్‌లో కనెక్ట్ అవుతుండడంతో టెర్రర్ ఇండికేషన్స్‌పై కొన్నాళ్లుగా ఇంటెలిజెన్స్ బ్యూరో ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలోనే.. నిందితుడు సిరాజ్‌పై ఆర్నెల్లుగా

# తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం..

## మద్యం ధరలు పెంచుతున్నట్లు దుకాణాలకు ఎక్సైజ్ శాఖ సర్క్యులర్



**హైదరాబాద్, మే 19 (అక్షరం న్యూస్)**
అసలే వేసవి కాలం. ఎండలు మండిపోతున్నాయి. అలాంటి వేళ..కూల్ కూల్‌గా మందు కొడదామనుకొనే మందు బాబులకు తెలంగాణ ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. మద్యం ధరలు పెంచుతున్నట్లు దుకాణాలకు ఎక్సైజ్ శాఖ ఆదివారం సర్క్యులర్ పంపింది. క్వార్టర్ బాటిల్‌పై రూ. 10 పెంచింది. అలాగే ఆఫ్ బాటిల్‌కి రూ. 20, ఫుల్ బాటిల్‌పై రూ. 40 పెంచింది. ఈ మేరకు జారీ చేసిన సర్క్యులర్లలో ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది. మరోవైపు.. ఇప్పటికే బీరు ధరలు ప్రభుత్వం పెంచింది. అలాగే మద్యం ధరలను సైతం పెంచాలని నిర్ణయించింది. ధరల కమిటీ సూచనలు, మద్యం కంపెనీల అభిప్రాయాలను తీసుకుని నెల క్రితమే ఎక్సైజ్ కమిషనర్ నివేదికను రూపొందించారు. అనంతరం దీనిని ప్రభుత్వం ముందు ఉంచారు. ఈ పెంచిన మద్యం ధరలతో ఏడాదికి రూ. 2 వేల కోట్లు ప్రభుత్వానికి వచ్చే విధంగా నివేదిక రూపొందించింది.

## ఓల్డ్‌సిటీ ఫైర్ యాక్సిడెంట్.. క్షణ.. క్షణం

# హృదయవిదారకం



**హైదరాబాద్, మే 19 (అక్షరం న్యూస్)**
అత్యంత హృదయ విదారక ఘటన చోటుచేసుకుని ఏకంగా 17 మంది ఊపిరాడక చనిపోయిన ఘటనలో పోలీసులు కూపీ లాగడం మొదలుపెట్టారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలోని గుల్జర్ హౌస్ ఫైర్ యాక్సిడెంట్ అసలు ఎలా జరిగింది? అంత మంది ప్రాణాలెలా కోల్పోయారు? ప్రమాదానికి ముందు, ప్రమాదం తర్వాత ఏం జరిగింది? అనే అంశాలను ఇప్పుడు చిన్నగా పోలీసులు కూపీ లాగుతున్నారు. ఈ అగ్నిప్రమాదానికి సంబంధించి దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. మొదటగా, అగ్నిప్రమాద కారణాలను ఫైర్, పోలీస్ సిబ్బంది విశ్లేషిస్తున్నారు. మృతుల సంఖ్య భారీగా పెరగడానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ప్రధాన రోడ్డుకు వెనక వైపు ఉన్న మూడంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం జరగగా, మొదటగా సదరు భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మంటలు మొదలయ్యాయి. ఏసీ కంప్రెసర్

## తెలంగాణలో భారీగా డీఎస్పీల బదిలీలు

**హైదరాబాద్, మే 19 (అక్షరం న్యూస్)**




తెలంగాణ రాష్ట్రంలో భారీగా డీఎస్పీలను రాష్ట్ర ప్రభుత్వం ఇవాళ(మే19)న బదిలీ చేసింది. 77మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ తెలంగాణ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు ఇచ్చారు. హైదరాబాద్ ,సైబరాబాద్‌లో పలువురు ఏసీపీలను బదిలీ చేశారు. రాష్ట్రంలో పాలనను మరింత సమర్ధవంతంగా తీర్చిదిద్దడానికి ఈ బదిలీలు చేపట్టినట్లు ప్రభుత్వ వర్గాలు

## గిరిజనుల కోసం ప్రత్యేక పథకాలు తెచ్చిన

# ఘనత కాంగ్రెస్‌దే

**హైదరాబాద్, మే 19 (అక్షరం న్యూస్)**
అభివృద్ధిలో పాలమూరు ఎంతో వెనకబడిందని.. ఈ ప్రాంత అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%జవీ =వఱుఱత్ష్ర =వ౦ఎ౦%) తెలిపారు. పాలమూరు బిడ్డల చెమటతోనే ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నామని.. మీరు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా ఉన్నాయని ఉద్ఘాటించారు. నల్లమల అంటే ఒకప్పుడు వెనకబడిన ప్రాంతమని, ఎవరో వచ్చి నల్లమలను అభివృద్ధి చేయాలని అనేవారే కానీ అభివృద్ధి చేయలేదని చెప్పారు. ఇవాళ(సోమవారం) నాగర్ కర్నూల్ (%చీఆస్త్రుతీ ఖబతీఅశీశ్రీ%) జిల్లాలోని అమ్రాబాద్ మండలం మాచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించారు.

## ఓల్డ్‌సిటీ ఫైర్ యాక్సిడెంట్.. క్షణ.. క్షణం

# హృదయవిదారకం

పేలిపోవడంతోపాటు, ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి అగ్నిప్రమాదం సంభవించి ఉండవచ్చని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు.

గ్రౌండ్ ఫ్లోర్‌లో మంటలు అంటుకోవడంతో.. పై ఫ్లోర్‌లో ఉన్న వాళ్లంతా బయటికి వెళ్లేందుకు ప్రయత్నం చేసినట్టు తెలుస్తోంది. కింద మెట్ల పక్కనే ఒక్కసారిగా మంటలు భారీగా వస్తుండడంతో బయటికి వెళ్లలేక కుటుంబసభ్యులంతా తీవ్ర ఇబ్బంది పడినట్లు సమాచారం. మరోవైపు, మంటలు ధాటి తట్టుకోలేక టెర్రస్ మీదకి వెళ్లే ప్రయత్నం చేశారు బాధిత కుటుంబసభ్యులు. టెర్రస్ పైన ఉన్న కార్మికులు మెట్ల ద్వారానికి తాళం వేయడంతో ప్రమాదం నుంచి ఏ మాత్రం తప్పించుకునే అవకాశం లేకపోయింది. మెట్ల పైభాగమైన టెర్రస్ దగ్గర మెట్ల గేటుకి తాళం వేసి ఉండటంతో కుటుంబ సభ్యులు అంతా కలిసి ఒక్కసారిగా కిందికి వచ్చే ప్రయత్నం చేసినట్టు తెలుస్తోంది.

హఠాత్తుగా మంటలు, పొగల్ని ఒక్కసారిగా చూసిన స్థానికులు ఫైర్ డిపార్ట్మెంట్ కు సమాచారం ఇచ్చారు. ఫైర్ డిపార్ట్మెంట్ కు కాల్ వెళ్లిన రెండు నిమిషాల్లోనే ఫైర్ ఇంజన్‌తో అగ్నిమాపక బృందం ప్రమాద స్థలానికి చేరుకుంది. వెంటనే రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది చిన్న మెట్ల ద్వారం గుండా లోపటికి వెళ్లేందుకు ప్రయత్నం చేశారు. అయితే, అవి.. టన్నెల్ లాంటి మెట్లు కావడంతో ఫైర్ సిబ్బందికీ తక్షణ సాయం చేయడానికి కొంత అవరోధం కలిగింది.

మెట్ల వద్ద వస్తున్న అగ్నికీలల్ని వెంటనే ఫైర్ సిబ్బంది ఆర్పివేశారు. మెట్ల నుంచి లోపలికి వెళ్లి 17 మందిని రెస్క్యూ చేశారు ఫైర్ బృందం. బిల్డింగ్ లోపల మొత్తం 21 మంది ఉన్నట్లు ఫైర్ సిబ్బంది గుర్తించారు. 17 మంది అప్పటికే అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు గుర్తించిన ఫైర్ సిబ్బంది.. వారందరినీ వివిధ ఆస్పత్రులకు తరలించారు. అయితే, వీరంతా విగత జీవులుగా మారిపోవడం అత్యంత దురదృష్టకరం. ఇందులో చిన్నచిన్న పిల్లలు, వృద్ధులు, యువతీ యువకులు కూడా ఉన్నారు.

అయితే, ఈ ప్రమాదం.. ఎవరైనా కావాలని చేసిన దుశ్చర్య ద్వారా మంటలు మొదలయ్యాయా?.. టెర్రస్ దగ్గర మెట్లకు తాళం వేయడంలో ఏమైనా కుట్రకోణం దాగుందా? అనే అంశాల్ని సైతం పోలీసులు కూపీ లాగుతున్నారు. కాగా, ఈ ఘటన పై చాలా మందిలో అనుమానాలు తలెత్తుతున్నాయి. ఎవరైనా గిట్టనివాళ్లు.. ఆ కుటుంబానికి అపకారం చేయాలనే తలంపుతో ఇంత దారుణానికి తలపెట్టారా అన్నదీ చాలా మందిలో సందేహంగా ఉంది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి సర్కార్ తాజాగా ఈ అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించింది.

## పౌరుషం కలిగిన

## నాయకురాలు

# ఇందిరాగాంధీ.

అంటే తనకు ఎంతో గౌరవం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు బిడ్డల చెమటతోనే ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇచ్చారు.. ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. రైతులకు బేడీలు వేసిన చరిత్ర గతపాలకులది అని సీఎం రేవంత్ అన్నారు.

మహిళలే ఆర్టీసీ బస్‌లు అద్దెకు తిప్పుకునేలా చేశామని.. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా మహిళలు అదానీలతో పోటీపడుతున్నారని సీఎం రేవంత్ అన్నారు. మహిళాసంఘాలను బంక్‌లకు యజమానులను చేశామన్నారు. 2029లోపు కోటిమందిమహిళలు కోటీశ్వరులు కావడమే లక్ష్యమన్నారు.

తొలి ఏడాదిలోనే లక్షా 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. విద్యకు అత్యధిక ప్రాధాన్యతఇస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతల విషయంలో తెలంగాణ నెంబర్‌వన్.. పన్నుల వసూళ్లలోనూ తెలంగాణ అగ్రస్థానంలో ఉంది.. పరిపాలనలో కూడా పాలమూరు బిడ్డలు నెంబర్‌వన్.. అంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం..

మద్యం సరఫరా కోసం.. లిక్కర్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందం జూన్ 30వ తేదీతో ముగియనుంది. జులై 1వ తేదీ నుంచి కొత్త ఒప్పందం అమల్లోకి రానుంది. ఈ లోపే మద్యం ధరలు పెంచి.. డిస్టిలరీలు, డిస్ట్రిబ్యూటర్లు, సప్లై కంపెనీతో ఒప్పందాలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇక పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే.. ఛీప్ లిక్కర్ల ధరలు తెలంగాణలో అధికంగా ఉంది. ఇంకా ధరలు పెంచితే.. ఛీప్ లిక్కర్ వ్యాపారం కుప్పకూలిపోతుందని .. తర్వాత ఇతర రాష్ట్రాల నుంచి ఎన్డీపీఎల్ మద్యం, ఫేక్ లిక్కర్ అక్రమ రవాణా పెరిగే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దీంతో ఛీప్ లిక్కర్ ధరలు నియంత్రణలో ఉంచాలని ఎక్సైజ్ కమిషనర్ ప్రభుత్వానికి ఇప్పటికే సూచించినట్లు తెలుస్తోంది. ఇంకోవైపు.. ధరలు పెరగకుండా కర్ణాటక తరహాలో మద్యాన్ని టెట్రా ప్యాకెట్ల ద్వారా విక్రయించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా ప్రతి క్వార్టర్ మీద కనీసం రూ. 15 నుంచి రూ. 20 వరకు తగ్గే అవకాశముందని సమాచారం.అదీకాక రెండు స్లాబ్లలో లిక్కర్ ధరలు పెంచేలా నివేదికను ఇప్పటికే ప్రభుత్వానికి అందింది. అలాగే ఛీప్ లిక్కర్ ధరలు అలాగే ఉంచి మూడు క్యాటగిరీల లిక్కర్‌పై ధరలు పెంచాలని ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందాయి. దీంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. న్యాయ పరమైన చిక్కులు లేకుండా ప్రభుత్వం ఈ ధరలు పెంచినట్లు తెలుస్తోంది.

# హైదరాబాద్ టు విజయనగరం.. ఉగ్ర కుట్రతో ఉలిక్కిపడిన తెలుగు రాష్ట్రాలు..

పహల్గామ్ దాడికి ప్రతీకారంగా పాకిస్తాన్‌లోని ఉగ్రవాదుల డెన్‌లను భారత సైనికులను నేలమట్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో 100మంది ఉగ్రవాదులు హతమయ్యారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో స్లీపర్ సెల్స్ యాక్టివ్ అయ్యాయి. సౌదీ అరేబియా ఐసిస్ నెట్ వర్క్ నుంచి ఆదేశాలు అందుకున్న సిరాజ్, సమీర్ హైదరాబాద్ వ్యాప్తంగా పేలుళ్లకు కుట్రపన్నారు. విజయనగరానికి చెందిన సిరాజ్ ఉర్ రెహ్మాన్, హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ సమీర్ కలిసి నగరంలో భారీ పేలుళ్లకు ప్లాన్ చేశారు. ఇందు కోసం సిరాజ్ విజయనగరంలో పేలుడు పదార్థాలు కొనుగోలు చేశారు. ఉగ్రవాదుల పన్నాగాన్ని పసిగట్టిన తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఆ ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఉగ్రవాదుల నుంచి పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నిరోజులుగా రెక్కీ నిర్వహిస్తున్నారు. బ్లాస్ట్‌కు ఫండింగ్ చేసిందెవరు? ఎక్కడెక్కడ పేలుళ్లకు ప్లాన్ చేశారన్న విషయాలపై ఆరా తీస్తున్నారు.

హైదరాబాద్‌లో భారీ పేలుళ్లకు కుట్రపన్నిన కేసులో విచారణ వేగవంతమైంది. విజయనగరానికి చెందిన సిరాజ్‌తోపాటు, హైదరాబాద్‌లో అరెస్టు చేసిన సమీర్ కస్టడీ కోసం కోర్టులో ఇవాళ పిటిషన్ వేస్తున్నారు. ఇద్దరినీ కస్టడీలోకి తీసుకుని విచారిస్తే మరిన్ని వివరాలు బయటకు వస్తాయంటున్నారు పోలీసులు.. ఇద్దరి వెనకున్న సూత్రధారులు ఎవరన్న కోణంలో ఫోకస్ చేస్తున్నారు. మరికొందరి పాత్రపై ముమ్మర దర్యాప్తు చేస్తున్నారు. హైదరాబాద్‌లో పేలుళ్ల కోసం ముడి పదార్థాలకు.. నిధులు ఎవరు సమకూర్చారన్న అనే అంశంపైనా దృష్టిపెట్టి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

కాగా.. హైదరాబాద్‌లో గతంలోనూ దిల్ సుఖ్‌నగర్, గోకుల్ చాట్ పేలుళ్లు జరిగాయి. ఇప్పుడు సిరాజ్, సమీర్ పేలుళ్లకు కుట్ర పన్నారు. దీంతో ఉగ్ర కుట్రను పోలీసులు తీవ్రంగా పరిగణించారు.



పేలుళ్ల కుట్రలో ఇంకెంతమంది ఉన్నారన్న కోణంలో పోలీసులు, %చీ×ూ% అధికారులు దర్యాప్తు చేస్తోన్నారు.

తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగం చాలా పటిష్టంగా, అలర్ట్‌గా ఉందన్నారు పోలీసులు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎలాంటి దుష్ప్రచారాలను నమ్మవద్దన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు పోలీసులు..

# హైదరాబాద్‌లో ఉగ్రకుట్ర భగ్నం.

డేగ కన్నేసింది. సిరాజ్‌కు.. సమీర్‌కు పేలుళ్లపై ఐసిస్ ఆదేశాలు ఇచ్చినట్టు అధికారులు గుర్తించారు. ఇద్దరు కలిసి హైదరాబాద్‌లో ముందుగా డమ్మీ బ్లాస్ట్‌కు ప్లాన్ చేశారు. దానిలో భాగంగానే.. విజయనగరంలో పేలుడు పదార్థాలు కొనుగోలు చేసిన సిరాజ్.. సోషల్ మీడియా ద్వారా బాంబుల తయారీకి పూనుకున్నాడు. దీనిపై.. పక్కా సమాచారం అందుకున్న ఏపీ, తెలంగాణ పోలీసులు జాయింట్ ఆపరేషన్‌తో పేలుళ్ల కుట్రకు చెక్ పెట్టారు. సిరాజ్ నుంచి అమ్మోనియా, సల్ఫర్, అల్యూమినియం లాంటి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

ఇక.. హైదరాబాద్‌లోని పలు చోట్ల బ్లాస్టింగ్‌కు సౌదీ అరేబియా నుంచి ఐసిస్ ఈ కుట్రకు ప్లాన్ చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. లోతైన దర్యాప్తుతో ఇద్దరు నిందితుల నుంచి మరింత కీలక సమాచారాన్ని రాబట్టనున్నారు. ఈ కుట్ర వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలోనూ పోలీసులు ఎంక్వైరీ చేయనున్నారు.

## తెలంగాణలో భారీగా డీఎస్పీల బదిలీలు

జీవో ద్వారా వెల్లడించారు. రాబోయే పలు కీలక సమీక్షలు, శాంతిభద్రతల నిర్వహణ నేపథ్యంలో అధికారులను మార్పు చేసినట్లు సమాచారం. ఈ బదిలీలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని సమర్థవంతంగా నడిపేందుకు, పాలనపై పట్టు సాధించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%జవీ =వఝుత్ష్త్ర =వ‌సఎ‌%) ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయా కీలక విభాగాల్లో అనుభవం ఉన్న అధికారులకు ప్రాధాన్యం ఇచ్చినట్లు సమాచారం. గత ప్రభుత్వ పాలనలో జరిగిన వైఫల్యాలను అధిగమించేందుకు, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు.

# ఓల్డ్‌సిటీ ఫైర్ యాక్సిడెంట్‌కి కారణం..

### స్థానిక అక్రమ కరెంట్ కనెక్షన్లు.!

**హైదరాబాద్, మే 19 (అక్షరం న్యూస్)**

: జనాల్ని నిర్ఘాంతపోయేలా చేసిన హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదం వెనక కారణాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ప్రమాదం జరిగిన ఇంటి చుట్టుపక్కలున్న స్థానికుల కరెంట్ చోర్యమే ప్రమాదానికి మూల కారణమని దర్యాప్తులో తెలియవస్తోంది. ప్రమాదం జరిగిన బిల్డింగ్‌లోని నగల దుకాణం మూసివేయగానే హైటెన్షన్ వైర్ నుంచి.. కొక్కేల ద్వారా స్థానికులు కరెంట్ చోర్యం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ అక్రమ కరెంట్ వాడకంతో బాధిత కుటుంబ కరెంట్ మీటర్లపై లోడ్ బాగా పెరిగింది.

ఆ కరెంట్ లోడ్‌తో ప్రమాదం జరిగిన ఇంట్లోని కరెంట్ మీటర్ బాక్స్‌లో మంటలు చెలరేగినట్టు చెబుతున్నారు. అనంతరం మీటర్ బాక్స్ పక్కన ఉన్న ఉడెన్ షోకేజ్‌కు మంటలు అంటుకున్నాయని తెలుస్తోంది. ఉడెన్ షోకేజ్ నుంచి ఏసీ కంప్రెసర్‌ని మంటలు తాకి, ఆపై మంటలు భారీగా ఎగిసిపడి పెద్ద ప్రమాదానికి కారణమైనట్టు భావిస్తున్నారు. దీంతో స్థానికంగా చాలా కాలంగా జరుగుతున్న ఈ కరెంట్ దొంగతనాలపై పోలీసులు, ఫైర్ సిబ్బంది సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన ఇంటికి చేరుకున్న బాధిత కుటుంబ సభ్యుల నుంచి కూడా దర్యాప్తు బృందం వివరాలు సేకరిస్తోంది.కాగా, ప్రమాదంపై విచారణ వేగంగా జరుగుతోంది. ఈ ప్రమాద ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. మృతుల కుటుంబ సభ్యుడు ఉత్కర్ష్ మోదీ ఇచ్చిన ఫిర్యాదుతో చార్మినార్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఫిర్యాదులో నిన్న (ఆదివారం) ఏం జరిగిందో ఉత్కర్ష్ మోదీ పోలీసులకు వివరించారు. ఈ దుర్ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులు, ఐదుగురు మహిళలు ఉన్నారు.

ప్రహ్లాద్ మోదీ తన కుటుంబసభ్యులతో కలిసి గత కొన్నేళ్లుగా గుల్జార్ హౌస్‌లో నివాసముంటున్నారు. నిన్న అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో 21 మంది కుటుంబసభ్యులు ఆ ఇంట్లో ఉన్నారు. అత్తాపూర్‌లో ఓ వేడుకకు హాజరై వచ్చిన వీరంతా ఇంట్లోనే నిద్రించారు. అయితే, తెల్లవారుజామున మంటలు చెలరేగాయి. ఆ మంటలు అంతకంతకూ పెరగడంతో ఇంట్లో ఉన్న నాలుగు ఏసీ కంప్రెసర్లకు మంటలు అంటుకుని భారీ అగ్ని ప్రమాదానికి దారి తీసింది

### హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం.. పీఎం, తెలుగు రాష్ట్రాల సీఎంల తీవ్ర దిగ్భ్రాంతి

హైదరాబాద్: భాగ్యనగరంలో తీవ్రవిషాదం నెలకొంది. పాతబస్తీలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో 17 మంది మృతిచెందారు. భవనంలో ఏసీ కంప్రెషర్ పేలడంతోనే ఈ ప్రమాదం సంభవించింది. ఘటనాస్థలంలోనే ముగ్గురు మృతి చెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో 14 మంది మృతిచెందారు. మలక్‌పేట యశోద, ఆపోలో డీఆర్డీవో ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదం ఘటనపై పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, పలువురు నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

కేంద్రం పరిహారం..

గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద బాధితులకు కేంద్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున పరిహారం ప్రకటించింది.

అగ్నిప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

పాతబస్తీ అగ్నిప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. క్షతగాత్రులకు సరైన వైద్య సేవలు అందేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి: సీఎం చంద్రబాబు

గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాదంపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాదంపై కలచివేసింది: పవన్ కల్యాణ్

గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాదం కలచివేసిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రమాదంలో 17 మంది మృతిచెందడం బాధాకరమని చెప్పారు. బాధిత కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

ప్రమాదానికి షార్ట్‌సర్క్యూట్ కారణం: కేంద్రమంత్రి కిషన్‌రెడి

అగ్నిప్రమాద ఘటనాస్థలిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. ప్రమాదానికి షార్ట్‌సర్క్యూట్ కారణమని అన్నారు. ప్రమాదం చిన్నదే అయినా ప్రాణనష్టం ఎక్కువగా ఉందని చెప్పారు. సహాయక చర్యల్లో ఫైర్ సిబ్బంది ఆలస్యం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారని అన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫైర్‌సిబ్బందికి సరైన పరికరాలు ప్రభుత్వం అందించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. హైదరాబాద్? ఓల్డ్ సిటీలోని గుల్జార్ హౌస్ వద్ద జరిగిన అగ్నిప్రమాదంలో 17మందికి పైగా మరణించడం బాధాకరమని చెప్పారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని ప్రమాదంపై ఆరా తీశానని అన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉండటం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని చెప్పారు. గాయపడ్డవారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించారని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ.50 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి.. మరోసారి నగరంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు.

బాధిత కుటుంబాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శ

అగ్నిప్రమాద ఘటనస్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. అధికారులతో మాట్లాడి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించి ధైర్యం చెప్పారు. అగ్నిప్రమాదం సీఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారని అన్నారు. సహాయక చర్యల్లో ఎలాంటి జాప్యం జరగలేదని తెలిపారు. ప్రమాదం జరిగిన 15నిమిషాలకే ఫైర్ సిబ్బంది చేరుకున్నారని చెప్పారు. ఈ ఘటనపై ఎవరూ రాజకీయం చేయొద్దని అన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాదం బాధాకరం: మహేష్‌గౌడ్

గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాదం బాధాకరమని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు.

## అగ్నిప్రమాద బాధితులకు రూ.5లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా..

**హైదరాబాద్, మే 19 (అక్షరం న్యూస్)**

పాతబస్తీలో జరిగిన అగ్నిప్రమాద బాధితులకు తెలంగాణ ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. ఒక్కొక్కరికీ రూ.5లక్షలు చొప్పున ఇవ్వనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. అగ్నిప్రమాదం జరగడం అత్యంత దురదృష్టకరమన్న భట్టి.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరితో మాట్లాడుతూ ఘటనపై వేగంగా స్పందించారని చెప్పారు.

అగ్నిప్రమాద ఘటన జరిగిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఫైర్ శాఖ సహా సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకున్నారని భట్టి చెప్పారు. ప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందని ప్రాథమికంగా తేలిందన్న భట్టి.. విపరీతమైన పొగ చెలరేగడంతో ఊపిరాడక 17 మంది మృతిచెందారని తెలిపారు. మృతుల కుటుంబాలకు అండగా నిలబడతామని, అగ్నిప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరిపిస్తామని డిప్యూటీ సీఎం అన్నారు.

తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అగ్నిప్రమాద స్థలానికి హుటాహుటిన వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. సహాయక చర్యల్ని వేగవంతం చేశారు. ఇదిలా ఉండగా.. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.20లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని కోరింది. ఘటన చాలా దురదృష్టకరమన్న ఆ పార్టీ నేత హరీశ్ రావు మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండాలన్నారు.

అటు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే హుటాహుటీన ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అగ్నిప్రమాద వార్త తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వెలిబుచ్చారు.



# "సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెం మరియు సత్తుపల్లి ప్రాంత నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ఉచిత శిక్షణ.... ఎండి.రజాక్.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 19/అక్షరం న్యూస్ - : కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి ఉద్యోగుల మరియు సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై నిర్వహించే ఉచిత శిక్షణా కోర్సులకు ధరఖాస్తు చేసుకొనవలసినదిగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ పత్రికా ప్రకటనలో భాగముగా తెలియజేశారు.

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, శంషాబాద్, హైదరాబాద్ సహకారంతో మొత్తం 08 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని ఇందులో

1. డ్రైవాల్ & ఫాల్స్ సీలింగ్ టెక్నీషియన్ - విద్యార్హత ఐటిఐ (డ్రాఫ్ట్ మెన్, సివిల్)/ డిప్లమా, (సివిల్)
2. వెల్డింగ్ & ఫాబ్రికేషన్ టెక్నీషియన్ - విద్యార్హత ఐటిఐ (ట్రేడ్స్ మెన్ (వెల్డర్/ఫిట్టర్/ ఎలక్ట్రిషన్)
3. ఆటోమొబైల్స్ & టూ వీలర్ టెక్నీషియన్ - విద్యార్హత ఐటిఐ (మోటార్/ డీజిల్ మెకానిక్)
4. ఎక్స్ వేటర్ ఆపరేటర్ - విద్యార్హత డిప్లమా/ఐటిఐ
5. ఫుడ్ & బెవరేజ్ సర్వీస్ అసిస్టెంట్ - విద్యార్హత ఇంటర్ పాస్
6. ఆఫీస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ - విద్యార్హత గ్రాడ్యుయేట్ గ్రస్ట్
7. ఫీల్డ్ టెక్నీషియన్ - ఎయిర్ కండీషన్ - విద్యార్హత ఐటిఐ/డిప్లమా
8. ఎలక్ట్రికల్ & హౌస్ వైరింగ్ టెక్నీషియన్ - విద్యార్హత ఐటిఐ (ఎలక్ట్రిషన్)

పై తెలిపిన కోర్సులకు దరఖాస్తులను కోరడమైనది అని తెలిపారు. కోర్స్ ల కాలపరిమితి ఒక్క నెల, రెండు నెలల వరకు వారి ఎంచుకున్న కోర్సు బట్టి ఆన్ జాబ్ ట్రైనింగ్ ఇవ్వబడునని కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజు యాజమాన్యం తరఫున తెలియజేశారు.

ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ యువతకు పిలుపునిచ్చారు. అలాగే యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తో మాట్లాడి యూనియన్ ద్వారా చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరాం కి స్కిల్ డెవలప్మెంట్ కోర్సులను పెంచాలని, స్థానికంగా శిక్షణ ఇవ్వాలని కోరుతామని అన్నారు.

ప్రస్తుతం ఈ స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ఒక్కొక్క బ్యాచ్ కు 30 మందికి శిక్షణ ఇవ్వబడుతుందని, ఆసక్తి కలిగిన కొత్తగూడెం ఏరియా పరిసర గ్రామాలకు చెందిన 18 నుండి 28 సంవత్సరాల వయసున్న నిరుద్యోగ యువతి, యువకులు తమ దరఖాస్తులను 31.05.2025 లోపు వారి దరఖాస్తుల తో పాటు మూడు ఆధార్ కార్డు జిరాక్స్, విద్యా అర్హత సర్టిఫికెట్స్ జిరాక్స్, రేషన్ కార్డ్



జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ మైనింగ్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (యం.వి.టి.సి) కార్యాలయం నందు సమర్పించాలని తెలియజేశారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే మొబైల్ నెంబర్ 9866117145 ను సంప్రదించగలరు. కావున ఇట్టి అవకాశాన్ని కొత్తగూడెం ఏరియా మరియు సత్తుపల్లి పరిసరప్రాంతాల సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి ఉద్యోగుల మరియు సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని పత్రికా ప్రకటన ద్వారా కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ తెలియజేశారు.

# న్యాయశాఖ ఉద్యోగి మృతికి సంతాపం తెలిపిన ప్రధాన జిల్లా న్యాయమూర్తి పాటిల్ వసంత్.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 19/అక్షరం న్యూస్ - కొత్తగూడెం న్యాయస్థానంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్. రుక్మిణి ఆదివారం నాడు అకాల మరణం పొందగా, ఆమె మృతికి సంతాపంగా సోమవారం మధ్యాహ్నం కొత్తగూడెం న్యాయశాఖ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో, జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్లో సంతాప సభ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన జిల్లా న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ "రుక్మిణి ప్రారంభం నుంచి ఎంతో సౌమ్యంగా, మర్యాదగా ఉండేవారు. ఎవరినీ బాధ పెట్టకుండా, క్రమశిక్షణతో తన పనిని నిబద్ధతతో చేసుకునేవారు. వారి కుటుంబంతో నాకు మంచి పరిచయం ఉంది. ఆమె మృతి వారి కుటుంబానికి తీరని లోటు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి మనస్ఫూర్తిగా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారం కార్యదర్శి ఎం. రాజేందర్, స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ బార్ తరఫున ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

అలాగే బార్ ఉపాధ్యక్షులు జనపరెడ్డి గోపీకృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, న్యాయశాఖ ఉద్యోగులు రామి శెట్టి రమేష్, లగడపాటి సురేష్, నిమ్మల మల్లికార్జున, దీకొండ రవికుమార్ మరియు కోర్టు సిబ్బంది నరేష్, ప్రమీల, మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.



అంతిమంగా, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, సభలోని ప్రతి ఒక్కరు రెండు నిమిషాలు మౌనం పాటించారు.,


# అధిక దిగుబడులు సాధించినా గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న రైతులు..



**అందాల పోటీల పేరుతో కోట్ల రూపాయలు ప్రజాధనం ఖర్చు..**
**దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయాలి..**
**జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండి అభివృద్ధిలో శూన్యం..**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్,బొంతు రాంబాబు**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 19 (అక్షరంన్యూస్)

ఎర్రుపాలెం:వ్యవసాయ సాగులో రైతులు పంట అధిక దిగుబడులు సాధించినా ప్రభుత్వాలు సరైన గిట్టుబాటు ధరలు కల్పించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాలను విమర్శించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం లోగల జమలాపురం కేశవరావు మెమోరియల్ కళాశాల నందు కన్నెబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన తెలంగాణ రైతు సంఘం మండల సదస్సును నిర్వహించారు. అఖిల భారత కిసాన్ సభ ఏఐకెఎస్ వ్యవస్థాపక నాయకుల్లో అగ్రగణ్యుడు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సు లో రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం పరుస్తుందని భారత వ్యవసాయ రంగంపై సామ్రాజ్యవాదులు కన్నువేశారని మోడీ వాళ్లకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు.
మిరప విత్తనాలను గ్రా ములలో అమ్ముతున్నారని కంపెనీల విత్తనాలను కొన్ని బ్రాండ్లకు డిమాండ్ సృష్టించి అధిక ధరలు అ మ్మి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు. తక్కువ ధరల పేరిట కల్తీ విత్తనాలను అంటగట్టి లాభపడుతున్నారని ప్రతి సంవత్సరం రైతులు కల్తీ విత్తనాలు కొని నష్టపోతున్నారని అన్నారు. విత్తనాలు ఎరువులు పురుగు మందులు అధిక రేట్లకు కొనుగోలు చేసి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా అప్పుల ఊబిలోకి కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ఇండియాలోకి దిగుమతి సుంకం లేకుండా అమెరికా వస్తువులు అమ్ముకోవడానికి మోడీ అవకాశం ఇచ్చారని ట్రంప్ చెబుతున్నారని అన్నారు. వాణిజ్య సుంకాల పెంపుదల పేరుతో వాణిజ్య యుద్ధం ప్రకటించటం ద్వారా భారత దేశంలో వ్యవసాయం మరింత సంక్షోభంలోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తపరిచారు. దుమ్ముగూడెం సీతారాం ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నిధులు ఇచ్చే మంత్రి నిధులు సమకూర్చే మంత్రి వ్యవసాయ మంత్రి ఉన్నా ప్రాజెక్టు నిర్మాణాలకు పూర్తిస్థాయిలో నిధులు ఎందుకు చేయలేక పోతున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అందాల పోటీల పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగ పరుస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాల సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు తరలింపు చేయాలంటే పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేయడం తప్ప మరో మార్గం లేదన్నారు. గోదావరి జలాలను పాలేరు రిజర్వాయర్ కు తీసుకురాకుండా అనేక కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఎర్రుపాలెం మండలానికి సాగర్ జలాలు మూడవ జోన్ నుండి రెండవ జోన్ లోకి మార్చుస్తానని చెప్పటం కాదని పనిచేసి నీళ్లు తెప్పించాలని అన్నారు. భారతదేశంలో నూటికి 50% పైన వ్యవసాయ రంగంపై ప్రజలు ఆధారపడి ఉన్నారని అన్నారు. భారతదేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లు శాసిస్తున్నారని అన్నారు. జూన్ రెండవ తారీకు నుండి జరుగనున్న భూభారతి సదస్సుల్లో రైతులకు సంబంధించిన భూ సమస్యలకు దరఖాస్తులు పెట్టుకోవాలని సూచించారు. జూన్ 9వ తారీఖున జరగనున్న దేశవ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. సుందరయ్య వర్ధంతి నాడు అఖిలభారత కిసాన్ సభ నిర్వహించుకోవడం ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ మన్నే ఉషా శారదకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, డి వై ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దాల ప్రభాకర్, రైతు సంఘం నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరావు, నల్లమోతు హనుమంతరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, స గుర్తి సంజీవరావు, గామాసు జోగయ్య, నాగులవంచ వెంకట్రామయ్య, దూది గం జనవయ్య, రామిశెట్టి సురేష్, షేక్ నాగులమీరా, బేతి శ్రీనివాసరావు, గొ రాజు రాములు, కూడెల్లి నాగేశ్వరావు, చిత్తారు కిషోర్, రామిశెట్టి కోటేశ్వరరావు, వెంకట నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ కార్మికుడు హరి కుమారుడు సోమశేఖర్ మృతిపై న్యాయ విచారణ జరపాలి.



సోమశేఖర్ మృతిపట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంతాపం .

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 19/అక్షరం న్యూస్ - : కొత్తగూడెం మున్సిపల్ శాఖలో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న మేడి హరి కుమారుడు మేడి సోమశేఖర్ (15) అనుమానాస్పద మృతిపై న్యాయ విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంబంధిత పోలీస్ శాఖ అధికారులను కోరారు. సోమశేఖర్ మృతదేహాన్ని సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో సందర్శించి ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులను ఓదార్చి దైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ సోమశేఖర్ మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, ఈ అనుమానాలను నివృత్తి చేయాలని, న్యాయ విచారణ జరిపి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. తల్లిదండ్రులకు కడుపుకోత తీర్చలేనిదని, తల్లిదండ్రులు దైర్యంగా ఉండాలని కోరారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు లగడపాటి రమేష్, బత్తుల నాగరాజు, నవీన్, సుధాకర్ తదితరులు వున్నారు.

# మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలి

- మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులకు సహకరించాలి
- ఎల్ఎండీ ప్రొబేషనరీ ఎస్సై క్రాంతి కుమార్



కరీంనగర్, తిమ్మాపూర్ మే19 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం అలుగునూర్, రామకృష్ణకాలనీ గ్రామాల్లో ఎల్ఎండీ ప్రొబేషనరీ ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువతకు కలిగే శారీరక, మానసిక, సామాజిక ప్రభావాలను వివరిస్తూ మత్తు పదార్థాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం మత్తు పదార్థాల నివారణ చర్యలలో భాగంగా ఆయా గ్రామాల్లో కుక్కల బృందంతో తనిఖీ చర్యలు చేపట్టారు.

# వరి ధాన్యంను రోడ్డుపైన ఆరబోయరాదు

- తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్



కరీంనగర్, చిగురుమామిడి మే 19 (అక్షరం న్యూస్)


చిగురుమామిడి మండలం రేకొండ శివారులోని రహదారిపై ఉన్న వడ్లకుప్పలను సిఐ సదన్ కుమార్ సోమవారం పరిశీలించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, రాత్రి సమయంలో రోడ్డుపై వెళ్లే వాహనదారులకు ప్రమాదకరంగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రైతులకు చట్టంపై అవగాహన కల్పిస్తూ రోడ్లపై వడ్లకుప్పల మూలంగా వాహనదారులకు ప్రమాదం జరిగితే ధాన్యానికి సంబంధించిన రైతు శిక్షార్హుడని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సందేబోయిన శ్రీనివాస్, ప్రొబేషనరీ ఎస్సై జగదీష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్కే బార్ అండ్ రెస్టారెంట్ నుంచి తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్న ఎక్సైజ్ పోలీస్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 19/ వైరా(అక్షరంన్యూస్)

ఆర్కే బార్ బార్ అండ్ రెస్టారెంట్ నుండి అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా తల్లాడ వైరా మండలాల్లో బెల్ట్ షాపులకు మద్యం తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు .సుమారు 60 నుంచి 80 కోటర్లు బెల్ట్ షాపులకు తీసుకెళ్తుండగా సమాచారం అందుకున్న పోలీసు అధికారులు పట్టుకున్నారు .బార్ అండ్ రెస్టారెంట్ అంటే ఏమిటి దాని యొక్క విధి విధానాలు అమలు ఏ విధంగా ఉండాలి కానీ వైరాలోని ఆర్కే బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు చేస్తున్న పని ఏమిటి నిర్వాహకులు బెల్ట్ షాపులకు మందు తరలించడం ఏమిటి దీనిపై చర్యలు తీసుకునేందుకు ఎక్సైజ్ అధికారులు చాకచక్యంగా సమాచారం అందుకొని తరలిస్తున్న క్వార్టర్లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు.

నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు..
బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన నిబంధనలకు పాటించకపోయిన చట్టపరంగా వారిపై చర్యలు తప్పవని వైరా ఎక్సైజ్ సిఐ మమతా తెలిపారు. రెస్టారెంట్ నిర్వాకులు బెల్ట్ షాపులు ప్రోత్సహించి బెల్ట్ షాపులకు మందును తరలిస్తే జిల్లా పై అధికారుల సూచనల మేరకు వారిపై చర్యలు తీసుకుంటామని మమతా తెలిపారు.



# సుందరయ్య ఆశయాన్ని ముందుకు తీసుకెళ్దాం..





### సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు పి.సోమయ్య

### విస్తృత ప్రజా ఉద్యమాలే ప్రజా సమస్యలకు పరిష్కారం ..

### సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 19 /వైరా (అక్షరంన్యూస్)

భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట రథ సారధి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు పి.సోమయ్య అన్నారు. సోమవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోడెపూడి భవనంలో పార్టీ పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పి.సోమయ్య హాజరై పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమం నుంచి తెలంగాణ సాయుధ పోరాటం వరకు, అలాగే పార్లమెంట్లో ప్రజా ప్రతినిధిగా ప్రజల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక సూచనలు, సలహాలు నెహ్రూ ప్రభుత్వానికి ఇచ్చిన గొప్ప మేధావి సుందరయ్య అన్నారు. దేశంలో, ప్రజల్లో అసమానతలు తొలగి పోవాలని తన కుటుంబ నుంచే ప్రారంభించి భారతదేశానికే గొప్ప ఆదర్శ కమ్యూనిస్టుగా సుందరయ్య నిలిచారని అన్నారు. సుందరయ్య మరణించేంతవరకు నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధ్యయనం చేస్తూ ప్రజలతో మమేకమై ప్రజా పోరాటాలు నిర్వహించారని, ప్రజా ఉద్యమాలను తనదైన శైలిలో పోరాటాలు నిర్వహించి ప్రజలకు ఆదర్శంగా నిలిచిన గొప్ప నాయకుడు అన్నారు. సుందరయ్య చనిపోయి 40 సంవత్సరాలే కాదు ఇంకెన్ని తరాలు వచ్చినా ప్రజలు సుందరయ్యను మరచిపోరని అన్నారు. ప్రజా పరిపాలనలో సుందరయ్యను ఊహించు కోకుండా ఏ ప్రభుత్వం కూడా ఉండబోదని అన్నారు. అందుకే సుందరయ్య నిరంతరం అధ్యయన శీలి అన్నారు. పోరాటాలు నిర్వహించడం ద్వారా సుందరయ్యకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళము అవుతామని, రాబోయే కాలంలో ప్రజా ఉద్యమాలు రూపొందించి సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయాలని అన్నారు. అది సుందరయ్య వారసులుగా సిపిఐ(ఎం) పార్టీ కార్యకర్తలకే సాధ్యమన్నారు. అనంతరం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు నిర్వహించటం ప్రధాన కర్తవ్యంగా పనిచేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్, పార్టీ రూరల్ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు, పార్టీ సీనియర్ నాయకులు పారుపల్లి చంద్రశేఖర్ బాబు, పట్టణ నాయకులు బొంతు సమత, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నరసింహారావు, రాచబంటి భత్తిరన్న, తోట కృష్ణవేణి, షేక్. నాగుల్ పాషా, కంసాని మల్లికాంబ, పాపగంటి రాంబాబు, యనమద్ది రామకృష్ణ, ఒర్సు సీతారాములు, మల్లేంపాటి రామారావు, మల్లేంపాటి ప్రసాదరావు, మాడపాటి మల్లికార్జున్ రావు, మాడపాటి వెంకటేశ్వరరావు, మందడపు రామారావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, వేల్పుల మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గుమ్మాన "తిరంగ" రెపరెప..
# జాతీయవాదంతో పెల్లుబికిన నగరం..







### ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు.
### ఆపరేషన్ సిందూర్ విజయవంతం పట్ల హర్షాతిరేకాలు..
### ట్యాంక్ బండ్ నుండి స్టేడియం వరకు భారీ ర్యాలీ
### హాజరైన భారత మాజీ ఆర్మీ జవాన్లు.. సన్మానించిన తిరంగ కమిటీ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 19 (అక్షరంన్యూస్)

జాతీయ జెండాలతో.. జై జవాన్ జై కిసాన్ నినాదాలతో.. ఉగ్రవాదంపై వ్యతిరేకతతో.. జాతీయ గీతాలతో.. జాతీయ వాదంతో
ఖమ్మం నగరం అటుడికి పోయింది. శ్రీనగర్ లోని పెహల్గావ్ లో జరిగిన ఉగ్రవాద దాడిలో సింధూరం కోల్పోయిన ఆడపడుచుల మనోవేదనకు ప్రతీకగా జరిగిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం పట్ల దేశవ్యాప్తంగా తిరంగ్ యాత్ర జరుగుతున్న విషయం విధితమే. అందులో భాగంగా సోమవారం ఖమ్మం నగరంలో తిరంగ్ యాత్ర జరిగింది. భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు నేతృత్వంలో, ఆ పార్టీ రాష్ట్ర నాయకులు సన్నే ఉదయ్ ప్రతాప్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ట్యాంక్ బండ్ నుండి సర్దార్ పటేల్ స్టేడియం వరకు వేలాదిమంది జాతీయ వాదులు ర్యాలీలో పాల్గొని జవాన్లకు అనుకూలంగా నినాదాలు చేసారు. తొలుత లకారం ట్యాంక్ బండ్ వద్ద మాజీ ఆర్మీ జవాన్లను నెల్లూరు కోటేశ్వరరావు శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్నారులు దేశాభిమానంతో చేసిన నృత్యాలు జాతీయ వాదులను అలరింపజేశాయి. సర్దార్ పటేల్ స్టేడియంలో జాతీయ వాదులు అంతా కలిసి సామూహిక జాతీయ గీతాన్ని ఆలపించారు.
ఈ సందర్భంగా నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ రహల్గా ఆడపడుచుల ఐదోతనాన్ని తుడిచి వేసిన ఉగ్రవాదంపై ప్రధాని నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ పేరుతో చేసిన యుద్ధం పాకిస్తాన్ కు చెంపపెట్టు లాంటిదని, ఇంతటి దైర్య సాహసాలను ప్రదర్శించి ఆపరేషన్స్ సింధూర్ ను విజయవంతం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ, భారత ఆర్మీ జవాన్లకు మద్దతుగా తిరంగ యాత్ర నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన మేధావులు, పుర ప్రముఖులు, విద్యార్థులు, యువకులకు ఈ సందర్భంగా కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా జాతీయవాదులు, దేశ అభిమానులు, యువకులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయానికి రవాణా సౌకర్యం కల్పించాలని వినతి పత్రం



**ఓదెల / పెద్దపల్లి మే.19(అక్షరం న్యూస్)**
ఓదెల గ్రామము 10 వెల జనాభా ఓదెలలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రము శ్రీభ్రమరాంబ సమేత మల్లాఖర్జున స్వామి (ఓదెలమల్లన్న) భక్తులకు సౌకర్యాలు చేయాలని ఆలయ ఈవో బోడుక సదయ్యకు వినతి పత్రం ఇచ్చిన తాటికొండ కృష్ణమాచార్యులు
ఈ సందర్భంగా తాటికొండ కృష్ణమాచార్యులు మాట్లాడుతూ
ఓదెల దేవస్థానమునకు భక్తులు రైళ్ల ద్వారా, బస్సుల ద్వారా వివిధ రాష్ట్రముల నుండి విధిధ జిల్లాలనుండి వస్తారు. వారికి సౌకర్యలు లేక తీవ్ర ఇబందులు పడుతు దేవస్థానంకు చేరుకుంటున్నారు. బస్సుల సౌకర్యలు అరకొరగావుంది . కరీంనగర్ నుండి సుల్తానాబాద్ వయ ఓదెల, ఓదెల దేవస్థానం వయ కాలంశ్రీరాంపూర్ వయ ముత్తరం. మంధని కాళేశ్వరం వరకు బస్సునడిపించాలి. జమ్మికుంట వయ పొత్కపల్లి, ఓదెల, ఓదెల దేవస్థానం వయ పెద్దపల్లి వరకు, ఓదెల దేవస్థానం వయ పెద్దపల్లి వయ దర్మపురి కొండగట్టు వెములవాడ వరకు వెలుగు బస్సులు నడిపించాలి భక్తులకు అత్యంత సౌకర్యంగా వుంటుంది పుణ్యక్షేత్రలను కలుపులతు నడింపిచాలి . రైలు లు, ప్రయాణికులకు సమయపాలనకు బస్సులు నడిపించాలని రైలెస్టేషన్ లలో భక్తుల సౌకర్యర్థం, టికెట్స్ కంప్యూటర్రైజుడ్, రిజర్వేషన్ ప్లాట్ సౌంపై షెడ్లు, టాయు లెట్స్, మంచినీటి వసతి, వెటింగ్ హాల్ దేవస్థాన భక్తుల సౌకర్యతాం చేయాలి. దేవస్థానం లోని పరిదిలో పోచమ్మ ఆలయం దేవస్థాన స్టాంచ్ దగ్గర టాయిలెట్స్ నిర్మించగలరు.
దేవస్థాన భక్తుల, మండల ప్రజలకు. యాత్రికులకు సౌకర్యలు, అభివృద్ధి చేయాలని అదేవిధంగా ఆలయానికి సమీపంలో ఉన్న ఓదెల రైల్వే స్టేషన్ కేంద్ర ప్రభుత్వం ఆధునికరణతో అభివృద్ధి చేసి అన్ని అంగులాల తో నిర్మాణం చేయాలని నిత్యం వేలాది మంది ఎక్కి రైల్వే స్టేషన్ ఎందుకు పట్టించుకోవడంలేదని చిన్నచిన్న రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందుతున్నాయి మరి ఇంత పెద్ద దేవస్థానం సమీపంలో ఉన్న రైల్వే స్టేషన్ ఎందుకు అభివృద్ధి చెందడం లేదని దీని వెనుక కారణాలు ఏమై ఉంటాయని వెంటనే రైల్వే అధికారులు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే స్టేషన్ ను సుందరీ కరణ చేసి ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని భక్తులకు రెస్ట్ తీసుకునేలా హాళ్లు నిర్మించాలని తాటికొండ కృష్ణమాచారి కోరారు

## తల్లాడ మండల రైతులకు విజ్ఞప్తి...

### రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలి..
### మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 19/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని రైతు సోదరులు
రైతులకు విత్తనాల కొనుగోలు సూచనలు
తల్లాడ మండల వ్యవసాయ శాఖ అధికారి
ఎండి తాజుద్దీన్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో, రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు.

విత్తనాల కొనుగోలు సమయంలో
ఈ క్రింది సూచనలు పాటించండి
1) లైసెన్స్ గల డీలర్స్ వద్ద నుంచే కొనుగోలు చేయాలి
వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్స్ వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలి
2)బిల్లు తీసుకోవడం తప్పనిసరి
విత్తనాలు కొనుగోలు సమయంలో బిల్లులు తప్పనిసరిగా తీసుకోండి.
బిల్లుపై డీలర్ మరియు రైతు సంతకాలు ఉండాలి

3) బిల్లు (రశీదు ) ను భద్రపరుచుకోండి
బిల్లు(రశీదు) ను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్ర పరచుకోండి
అవసరమైనప్పుడు ఇది ఆధారంగా ఉపయోగ పడుతుంది
4) నాణ్యమైన రకాలను మాత్రమే ఎంచుకోండి
స్థానిక పరిస్థితులకు అనుకూలమైన మంచి దిగుబడి ఇచ్చే మార్కెట్లో పేరు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే ఎంచుకోండి
5) లైసెన్స్ లేని వ్యాపారుల నుండి కొనవద్దు
గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయించే, బిల్లులు ఇవ్వని వ్యాపారులను చూసిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వండి.
ఇలా కొనుగోలు చేయడం ద్వారా మోసపోవచ్చు
గడ్డి మందు తట్టుకొనే రకాలు అంటూ బి. టీ %×××% విత్తనాలు అమ్ముతున్నారని గుర్తించినప్పుడు వెంటనే సమాచారం ఇవ్వండి.
ఇవి భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేని విత్తనాలు.
తయారీ, విక్రయమే కాకుండా కొనుగోలు చేసిన రైతు కూడా చట్ట పరంగా బాధ్యత వహించ వలసి ఉంటుంది.
7) అడ్వాన్సులు వసూలు చేస్తే సమాచారం ఇవ్వండి
ఎవరైనా డబ్బు అడ్వాన్స్ గా
తీసుకుంటూ విత్తనాలు విక్రయిస్తే
వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియ చేయండి..

## అదనపు కట్నం కోసం భార్యను వేధించిన కేసులో భర్తకు మూడేళ్ల జైలుశిక్ష..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 19 (అక్షరంన్యూస్)
అదనపు కట్నం కోసం భార్యను వేధించిన కేసులో భర్తకు మూడేళ్ల జైలు శిక్ష, పది వేల రూపాయల జరిమానా విధిస్తూ అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ న్యాయాధికారి గౌరవ వి.శివ రంజని
సోమవారం తీర్పు ఇచ్చారని సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగయ్య తెలిపారు. ఏన్కూరు మండలం తూతి లింగన్న పేట కు చెందిన నామ నరేష్ (34) అనే నిందుతుడు పెళ్లి అయిన రెండేళ్ళ నుండి తన భార్య తేజశ్రీ ని అదనపు కట్నం కోసం నిత్యం చేస్తున్న మానసికంగా,శారీరకంగా వేధింపులను తట్టుకోలేక 2019 జూన్ 9 ఆత్మహత్య కు పాల్పడిందని, మృతురాలు తండ్రి ఫిర్యాదుతో స్థానిక ఏన్కూరు పోలీస్ స్టేషన్ లో కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశామని తెలిపారు. సాక్ష్యాధారాలు, ఇరుపక్షాల వాదనలు పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ పి.స్వప్న, యండీ ఇషాద్ వాదించారు. ప్రాసిక్యూ షన్ కు సహకరించిన ఏసీపీ రఘు, ఏన్కూర్ అప్పటి ఎస్సై పవన్ కుమార్, ప్రస్తుత ఎస్సై ఉఫాతుల్ రఫి, సీడీఓ. డి.భారత్, లైజన్ అధికా రులు కె.శ్రీకాంత్, డి. నాగేశ్వరరావు, హెూంగార్డు శ్రీనివాస్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## సైబర్ నేరస్థుడి అరెస్టు ..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 19 (అక్షరంన్యూస్)
ఆన్ లైన్ బెట్టింగ్ కి అలవాటు పడి, ఖమ్మంకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి వద్ద కేర్ టేకర్ గా ఉద్యోగంలో చేరి, అతనికే తెలియకుండా
అతని అకౌంట్ నుండి సుమారు 11.49 లక్షలు బెట్టింగ్ కు పాల్పడిన వ్యక్తిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలిసులు అరెస్టు చేసినట్లు సి.పి. సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం జిల్లాలోని మధిర మండలంలోని, నిదానపురం గ్రామానికి చెందిన
20 సంరాల గుండా వెంకటేశ్వరరెడ్డి అనే యువకుడు ఖమ్మంలోని ఖమ్మం హెూమ్ కేర్ సర్విస్ లో కేర్ టేకర్గా ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనికి గత నాలుగైదు సం. నుండి ఆన్లైన్ బెట్టింగ్ కు పాల్పడే వాడు. ఇందులో భాగంగా గత మార్చిలో ఇతను ఖమ్మంకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి అయిన గాదె కేశవరావు దగ్గర కేర్ టేకర్గా ఉద్యగంలో చేరాడు. నేరస్థుడు అయిన వెంకటేశ్వర్ రెడ్డి ఆన్ లైన్ బెట్టింగ్కి వ్యసనపరుడై అతని యజమాని దగ్గర కేర్ టేకర్గా ఉంటూనే, అతనికి తెలియకుండా అతని ఫొన్ లోని గూగుల్ ఫే ద్వారా బెట్టింగ్ ఆప్ లలోకి డబ్బులు డిపాజిట్ చేసి, బెట్టింగ్ కు పాల్పడేవాడు. ఈ విధంగా మార్చిలో సుమారు రెండువారాలు వరుసగా సుమారు 11.49 లక్షల డిపాజిట్ చేసి, ఆన్లైన్ బెట్టింగ్ ఆడాడు. ఎవరికి అనుమానం రాకుండా గూగుల్ ఫే హిస్టరిని మరియు జి మేల్ హిస్టరిని డెలీట్ చేశాడు. సదరు యజమాని కేశవరావు గారి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయగా సదరు నేరస్థుడుని గుర్తించి, విచారించగా నేరం చేసినట్లు ఒప్పుకొన్నాడు. నిందితుడుని ఖమ్మం సైబర్ క్రైం కోర్ట్ లో హజరు పరిచినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ ఫణిందర్ ని, ఎస్సైలు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైమ్ పోలిసు స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సిపి. అభినందించారు.

## అనాధ యువతి కి పెల్లి కూతురును చేసిన సీతారామ సేవా సమితి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం లోని తబిత బాలల సంరక్షణ సంస్థ పుత్రిక అయిన అనాధ యువతి ఎస్.మానసను, ఏం.రాజేష్ వివాహం చేసుకోవడానికి ముందుకు రాగా, ఈ నెల 21న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెళ్లి పెద్దగా దగ్గరుండి వీరి పెళ్లిని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సోమవారం రామగుండంలోని తబితా కేంద్రంలో శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆధ్వర్యంలో ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ అద్యక్షులు మద్దెల దినేష్, జయహెూ మహిళా అధ్యక్షురాలు జక్కెన శ్రీలత, శ్రీ సీతారామ సేవా సమితి ప్రతినిధులు కంది సుజాత, బిల్లా శ్రీదేవి, కొండు రమాదేవి, బినాసింగ్ తదితరులు మానసకు బొట్టు, చీరలు, పువ్వులు పెట్టి వేడుకలా హిందూ సాంప్రదాయ పద్ధతిలో పెళ్లి కూతురును చేశారు. ముఖ్య అతిథిగా సింగరేణి అర్జీ-1 సేవా సమితి అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ పాల్గొని, పెళ్లి కూతురు మానసకు బొట్టు పెట్టి అభినందించారు.

## ఘనంగా నాగలింగేశ్వర స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు





**పెద్దపల్లి రూరల్ మే 19 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలోని స్వయంభు నాగలింగేశ్వర స్వామి దేవస్థానంలో పుష్పగిరి పీఠాధిపతి శ్రీ శ్రీ విద్యానంద శంకర భారతి మహాస్వామి చేతుల మీదుగా, సబ్బండ వర్గాలకు చెందిన రాష్ట్రస్థాయి ప్రముఖులు, నాయకులు, వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధుల సమక్షంలో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా.. అత్యంత వైభవంగా జరిగిన శ్రీ స్వయంభు నాగలింగేశ్వర స్వామి దేవాలయము సోమవారం రోజున రెండవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది... వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి దత్తత దేవాలయమైన శ్రీ స్వయంభు నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు... అచ్చులాపురం చెందిన అవధాని దుద్దిల్ల మనోహర్ శర్మ ఆధ్వర్యంలో... దేవాలయ ప్రధాన అర్చకులు రాజేశ్వర శర్మ సారధ్యంలో గణపతి హెూమము, రుద్ర హెూమము, నవగ్రహ పూజా కార్యక్రమాలు, వాస్తు పుణ్యాహవచనములు, అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమంలో దేవాలయం నిర్మాణ కర్త తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వపు చైర్మన్ కోలేటి దామోదర్ పాల్గొని కార్యక్రమాలను నిర్వహించారు... వీరితో పాటు చైర్మన్ పోతరాజుల భూమయ్య, బుర్ర అంజయ్య, చింతపండు మల్లయ్య, చింతపండు స్వామి, బండ రమేష్, ఆనందం, తిరుపతి, రామ లక్ష్మణ్ ణ్, కోలేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు... ఈ రెండవ వార్షికోత్సవ కార్యక్రమంలో రాగినేడు ప్రజలతోపాటు చుట్టుపక్కల 25 గ్రామాలకు చెందినటువంటి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి స్వామి వారి ఆశీస్సులతోపాటు తీర్థ ప్రసాదాలను అందుకున్నారు....

## రామగుండం జిల్లా పరిషత్ హై స్కూల్ అభివృద్ధికి రూ.2 కోట్ల నిధులు సింగరేణి సీఎస్ఆర్ ఆధ్వర్యంలో నిర్మాణం ప్రారంభం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ రామగుండం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయల నిధులను సింగరేణి సీఎస్ఆర్ ద్వారా మంజూరు చేయించారు. ఈ నిధులతో నూతన పాఠశాల భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు.ఈ నేపథ్యంలో మంజూరైన స్థలాన్ని పరిశీలించేందుకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం బృందంతో కలిసి సందర్శించారు. స్థల పరిశీలన అనంతరం ఆయన మాట్లాడుతూ, "విద్యారంగ అభివృద్ధి మా ప్రథమ ప్రాధాన్యత. ఈ భవన నిర్మాణంతో విద్యార్థులకు ఉత్తమ మౌలిక వసతులు అందిస్తాం," అని తెలిపారు. వెంటనే పనులు ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి, నిర్మాణ విభాగ ఇంజనీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు



**జఫర్ గడ్,మే19,అక్షరం న్యూస్:**

జఫర్గడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య ఫోటోకి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాపర్తి సోమయ్య, మరియు సిపిఎం పార్టీ జఫర్గడ్ మండల కార్యదర్శి కామ్రేడ్ గుండెబోయిన రాజు మాట్లాడుతూ నేటి తరానికి గొప్ప స్ఫూర్తిగా నిలిచే సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శనీయం భూస్వామ్య కుటుంబంలో పుట్టి పేదల కోసం కార్మిక వర్గం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు పిల్లలు పుడితే స్వార్థం పెరుగుతుందని పెళ్లికి ముందే ఆ పుణ్య దంపతులు పిల్లలు వద్దని అలాగే తనవాటకు వచ్చిన వ్యవసాయ భూమిని పేదలకు పంచి తమ జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన మహనీయులు సుందరయ్య సుందరరా మిరెడ్డిగా ఉన్న తన పేరును సుందరయ్యగా మార్చుకున్నాడు.జాతీయ కార్యదర్శిగా రాష్ట్ర కార్యదర్శిగా పార్లమెంటులో ప్రతిపక్ష నేతగా సైకిల్ పైన పార్లమెంటుకు వెళ్ళాడు పార్లమెంటు లోపల బయట ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ కోసం నిరంతరం పనిచేసిన మహానేత సుందరయ్య వారి ఆశయాలను ముందుకు తీసుకపోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాట సుధాకర్ వడ్లకొండ సుధాకర్ నల్ల తీగల శ్రీను పార్టీ నాయకులు తాటికాయల రేణుక వేల్పుల పెద్ద రాములు సాకి నరసింగం చిరంజీవి అనిల్ బాబు హలీం వెంకటేష్ వేల్పుల ఐలయ్య చిలువేరు ఎల్లయ్య కన్నెబోయిన నాగయ్య ఎల్లమ్మ భారత లక్ష్మి నక్క బిక్షపతి నక్క ఎల్లమ్మ చిలివేరి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.


# లేని ఇంటికి మున్సిపల్ టాక్స్ బిల్లుల

## బాధితుడి ఆవేదన కలెక్టర్ దృష్టికి

## పెద్దపల్లి మున్సిపల్ శాఖ తీరుపై తీవ్ర విమర్శలు

**పెద్దపల్లి టౌన్ 19 అక్షరం న్యూస్**






పెద్దపల్లి మున్సిపల్ శాఖ అక్రమ చర్యలపై స్థానికంగా తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. జిల్లాలోని 7వ వార్డుకు చెందిన విద్యానగర్ ప్రాంతంలో ఇల్లు లేకపోయినా, నిర్మాణం ప్రారంభం కానప్పటికీ మున్సిపల్ అధికారులు పన్ను వసూలు చేసి రసీదులు ఇచ్చారని బాధితుడు బొంకూరి సుభాష్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో వాపోయారు బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, 693 సర్వే నంబర్ లో ఉన్న భూమిలో ఇంటి నిర్మాణాన్ని 1999లో డిపిఒ కరీంనగర్ జారీ చేసిన స్టే ఆర్డర్ ఆధారంగా అ ??లోనే ఆపేశారు. ప్రస్తుతానికి ఆ భవనం నిర్మాణ దశలోనే ఆగిపోయి శిథిలావస్థలో ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు ఆ స్థలానికి పన్ను బిల్లులు వసూలు చేస్తూ రసీదులు జారీ చేస్తున్నారని తెలిపారు. ఇంకా తీవ్ర ఆందోళనకరంగా గర్రెపల్లి విశ్వనాథం అనే వ్యక్తి మున్సిపల్ అధికారులతో ముట్టుకుంటూ తప్పుడు పన్ను రసీదులను సృష్టించి కోర్టులో ఉన్న కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇలా ప్రభుత్వాన్ని మరియు న్యాయవ్యవస్థను మోసం చేయడం బాధాకరమని ఆయన వాపోయారు.స్టే ఆర్డర్ కాపీని మున్సిపల్ ఈవోకు పంపించినప్పటికీ, పన్ను వసూళ్లు కొనసాగించడమంటే అధికారులు నిర్లక్ష్యం, బాధ్యతలపై విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోంది ఈ నేపథ్యంలో బాధితుడు బొంకూరి సుభాష్, కలెక్టర్ సమక్షంలో తన వేదనను వ్యక్తం చేస్తూ సంబంధిత శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తాను ఎదుర్కొంటున్న అన్యాయాన్ని నివారించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు సామాజిక, న్యాయ పరంగా విచారణ జరిపి బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కూడా కోరుతున్నారు

# చలివేంద్రాలు ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే





**జ్యోతి నగర్ ఎన్ టి బి స మే 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

విశ్వ బ్రాహ్మణ అఫీషియల్స్ మరియు ప్రొఫెషనల్ అసోసియేషన్ రామగుండం నియోజకవర్గం వారి ఆధ్వర్యంలో గోదావరిఖని చౌరస్తా లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. రామగుండం మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం కూడా ఆయన ప్రారంభించారు. ఈ రోజు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో లో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాలన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారులి వారు మాట్లాడుతూ చలివేంద్రం అనేది ప్రజల దాహాన్ని తీర్చేందుకు కొత్త కుండలో మంచి నీటిని నింపడం వల్ల నీరు చల్లగా ఉంటుందని ప్రజలకు ఎక్కువ దాహం వేసవి కాలంలో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ముఖ్యంగా పేదవారికి చలివేంద్ర కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి అరుణశ్రీ కాంగ్రెస్ నేతలు మహంకాళి స్వామి బొంతల రాజేష్ ముస్తఫా విశ్వ బ్రాహ్మణ అసోసియేషన్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత పెళ్లి ఎల్లయ్య అనిత చౌదరి నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్‌లో జూదరుల అరెస్ట్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో ని బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం దగ్గరలోని ఒక ఇంట్లో కొంతమంది వ్యక్తులు సోమవారం డబ్బులు పందెం గా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఎన్టిపిసి ఎస్ఐ టి ఉదయ్ కిరణ్ తన సిబ్బంది యుక్తంగా వెళ్లి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2,390 రూపాయలను మరియు పేక ముక్కలను సీజ్ చేసినారు. పేకాట ఆడుతున్న నిందితుల వివరాలు రామశ్రయ్ రామ్, షేక్ ఎండి అఫ్జల్, సద్దాం హుస్సేన్ ఖాన్, షకీల్ ఖాన్, పప్పు సాహ్ని, సిపాహి సింగ్,నిందితులను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# దళితులపై వివక్ష చూపిన బీఆర్ఎస్ పార్టీ..

### శ్రీదర్ బాబు గారిని ఎదుర్కోలేక మహిళా అధికారినిపై అక్కసు
### కాంగ్రెస్ వ్యవహారాల్లో మధు జోక్యమెందుకు..
### ఐఏఎస్ అధికారినికి పుట్ట మధు క్షమాపణ చెప్పాలి..
### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

**పెద్దపల్లి ప్రతినిధి మే 19 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో సోమవారం రోజున రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గార్లు పత్రికా మరియు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహిస్తుంటే ఓర్వలేక మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సంబంధం లేని విషయాల్లో తలదూర్చడం ఎందుకని ప్రశ్నించారు. పుష్కరాల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో జరుగుతోందని, ప్రోటోకాల్ వ్యవహారం సీఎం, ప్రభుత్వ పెద్దలు చూసుకుంటారని, కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాల్లో నీ జోక్యమేందుకను మధును నిలదీశారు. పుష్కరాల ప్రారంభం సమాచారం పెద్దపల్లి ఎంపీకి కూడా అందించారని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా మంత్రి శ్రీధర్ బాబు సతీమణి ఐఏఎస్ అధికారిని శైలజా రామయ్యర్ నిబంధనల మేరకు సమాచార సమాచారం ఇచ్చారు అన్నారు. మంత్రి శ్రీధర్ బాబును ఎదుర్కొనే దమ్ములేక మహిళా అధికారిని పట్ల పుట్ట మధు చేసిన వ్యాఖ్యలు సరికాదని, వెంటనే ఆమెకు మధు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో దళితులను ఎలా ఇబ్బంది పెట్టారో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. మా పార్టీ ఎంపీ ప్రోటోకాల్ విషయంలో బీఆర్ఎస్ నాయకుడు ఎందుకు జోక్యం చేసుకున్నారని, దీనివెనుక ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మంథని నియోజకవర్గంలో దళితులపై దాడులు, హత్యలు ఇంకా ప్రజలు మర్చిపోలేదని అన్నారు. రాజకీయాలకు సంబంధం లేని విషయాల్లో జోక్యం చేసుకుని రాద్ధాంతం చేస్తే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఎంపీ ఎన్నికల్లో గడ్డం వంశీ కృష్ణ భారీ మెజారిటీతో గెలుపొందారని గుర్తు చేశారు. స్థానికంగా జరిగే కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఎలా ఉంటుందో కూడా రాజకీయ అవగాహన లేకుండా మధు మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఇంకో సారి తమ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో తలదూరిస్తే చూస్తూ ఊరుకోమని,



తక్షణమే దేవాదాయ ప్రిన్సిపాల్ సెక్రటరి గారికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, మాజీ జడ్పీటీసీ లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, సింగల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు వెంటనే పరిష్కరించాలి

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి మే -19 అక్షరం న్యూస్**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి అర్జీలను స్వీకరించారు. కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన ఈ. ప్రతాప్ గ్రామ శివారు సర్వే నెంబర్ 48 లో గల 27 గుంటల భూమి మాజీ సర్పంచ్ ఆకుల గట్టయ్య అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, విచారణ చేసి న భూమి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ మంథని కు రాస్తూ సమస్య పరిష్కారానికి విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం బండారి కుంటకు చెందిన ఏ. శ్రీధర్ 34వ వార్డులో ఉన్న తన భూమిని అంజయ్య అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకుని సెట్ బ్యాంక్ లేకుండా నిర్మాణం చేశారని, దీనిపై విచారించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రద్దుచేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన కొదురుపాక రైతులు చెరువు కట్ట నుంచి పొలాలకు వెళ్లే రోడ్డుకు బండలు అడ్డు వేసి రాకపోకలు నిలిపి వేస్తున్నారని వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించే చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన షహీదా బేగం తాను ఇద్దరు పిల్లలతో ఒంటరిగా జీవిస్తున్నానని పదవ తరగతి వరకు చదివానని తనకు ఏదైనా ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ రాష్ట్ర అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మే 22 నుంచి మే 28 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

### .... అదనపు కలెక్టర్ డి.వేణు

### 13 పరీక్ష కేంద్రాలలో 4230 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాటు



**పెద్దపల్లి, ప్రతినిధి మే -19 అక్షరం న్యూస్**

జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 22 నుండి మే 28 వరకు జరుగుతాయని, వీటి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూలి పెద్దపల్లి జిల్లాలో మొత్తం 13 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2-30 గంటల నుండి సాయంత్రం 5-30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 2538 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 1692 మొత్తం 4230 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించుటకు జిల్లా పరీక్షల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణలో పాల్గొంటారని, ప్రతి సెంటర్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్ష ప్రశ్నాపత్రాలు తెరువాలని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సెంటర్లలో మంచినీటి సౌకర్యం, నిరంతర విద్యుత్తు, వైద్య సదుపాయాలు కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి , జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి

### -పార్టీ జెండా ఆవిష్కరణలు,నివాళులు

### సిపిఎం బలోపేతానికి కృషి చేయడం ద్వారా వారికి నిజమైన నివాళులు అర్పిద్దాం! కార్మిక వర్గ రాజ్యం స్థాపనకై కృషి చేద్దాం!: సిపిఎం నాయకుల పిలుపు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సారథి, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పార్టీ మొదటి ప్రధాన కార్యదర్శి, ఆదర్శ పార్లమెంటేరియన్, నిరాడంబరతకు నిలువుటద్దమైన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రామగుండం అంబేద్కర్ సెంటర్లో, రెండవ డివిజన్ లోని అన్నపూర్ణ కాలనీ, ఇందిరమ్మ కాలనీ మరియు భగత్ సింగ్ కాలనీలలో జెండాలు ఆవిష్కరించి వారికి ఘనంగా నివాళులర్పించారు.




ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎన్ బిక్షపతి జండా ఆవిష్కరణ చేశారు. పార్టీ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ ఎం రామాచారి ప్రసంగించి సుందరయ్య త్యాగాలను వివరించారు. రామగుండం కార్పొరేషన్ లోని రెండవ డివిజన్ లోని ఇందిరమ్మ కాలనీలో గిట్ల లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు కామ్రేడ్ తోట రవీందర్ గారు జండా ఆవిష్కరణ చేశారు. రామగుండం అంబేద్కర్ సెంటర్లో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ ఏరియా కమిటీ సభ్యులు కామ్రేడ్ గుండు కనకయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ బిక్షపతి సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకు పోవాలంటే పార్టీని బలోపేతం చేయాలని, కార్యకర్తలు సైదాంతిక అవగాహన పెంచుకోవాలని, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడం తద్వారా పార్టీని బలోపేతం చేయడం, పార్టీని విస్తరించడం ద్వారావారికి నిజమైన నివాళు లు అర్పించిన వారమవుతామని పేర్కొన్నారు. రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ లోని భగత్ సింగ్ కాలనీలో కామ్రేడ్ ముత్తునూరి సంపత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కార్యదర్శి కామ్రేడ్ ఎం రామాచారి జండా ఆవిష్కరణ చేశారు. దానికి ముందు కామ్రేడ్ సుందరయ్య చిత్రపటానికి సంపత్ లింగయ్య చారి సురేష్ గారెలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సిపిఎం సీనియర్ నాయకులు మరియు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి ప్రసంగిస్తూ, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేయడమే కాక తన యావద ఆస్తిని పేద ప్రజలకు పంచి పెట్టరే మేకప్ తన సొంత ఇంటిని కూడా ప్రజల అవసరం కోసం ప్రజా వైద్య చల్లగా నిర్వహించడానికి ఇచ్చివేసారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక గ్రామాలు భూస్వాములు పెత్తందారుల కబంధహస్తాల నుంచి



విముక్తి చేసి లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచి విముక్తి చెందిన గ్రామాలను గ్రామ స్వరాజ్యాలుగా ఏర్పాటు చేశారు. దాని వారసత్వంగానే నేటికీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించడం జరుగుతున్నది. ఎర్రజెండా అంటేనే త్యాగాలకు నిదర్శనం. అందుకే సిపిఎం పార్టీ అనేక కష్టాలను కూడా భరిస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటం చేస్తుంది. గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు, మౌలిక సదుపాయాలైన కరెంటు నీరు, వీధిలైట్ల కోసం కృషి చేస్తుందని, పక్కా ఇల్లు సాధించుకునే అంతవరకు నిరంతరం పోరాటం చేయాలని వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్ టి పి సి రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి, ఏరియా కమిటీ సభ్యులు గీట్ల లక్ష్మారెడ్డి, తోట రవీందర్, గుండు కనకయ్య, ముత్తునూరి




సంపత్, భాస్కర్, సతీష్, సురేష్, చారి, లింగయ్య, ఏం సాంబయ్య, శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎలిగేడుకు మంత్రులు పొంగులేటి, దుద్దిల్ల

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి మే -19 అక్షరం న్యూస్**

మే 20 మంగళవారం నాడు ఎలిగేడు మండలంలో రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు డి. శ్రీధర్ బాబు పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 12.15 నిమిషాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని హెలిప్యాడ్ వద్దకు రెవెన్యూ శాఖ, ఐటి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారని, మధ్యాహ్నం 12.30 నిమిషాలకు ఎలిగేడు మండలంలోని ముప్పిరి తోట గ్రామానికి రోడ్డు మార్గం ద్వారా మంత్రులు చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. మే 20న మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం 2025 రెవెన్యూ సదస్సు అవగాహన కార్యక్రమంలో మంత్రులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం మంత్రులు ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామంలోని స్థానిక ఎమ్మెల్యే నివాసంలో భోజనం చేసి మధ్యాహ్నం 3 గంటల 15 నిమిషాలకు పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టర్ హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్ ద్వారా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు బయలు దేరుతారని, మంత్రుల పర్యటనకు జిల్లాలో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు



# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

## స్టేషన ఘనపూర్ ఏడిఏ వనంత సుగుణ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 19 :**
నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని స్టేషన్ ఘన్ పూర్ ఏడిఏ వనంత సుగుణ హెచ్చరించారు. సోమవారం మండలకేంద్రంలోని మూడు విత్తనాలు, ఎరువుల షాపులను మండల వ్యవసాయాధికారి కాకి శ్రీనివాస్ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. అయా షాపుల్లో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్ తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ విత్తనాల కొనుగోలుకు సంబంధించిన రశీదులు తప్పనిసరి రైతులకు ఇవ్వాలని ఆమె వ్యాపారులను ఆదేశించారు, ప్రభుత్వం గుర్తించిన ప్రతి విత్తనాలు, ఎరువులు మాత్రమే విక్రయించాలని ఆమె సూచించారు

# సబ్సిడిపై జీలుగ విత్తనాలు



## వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి

**జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )మే 19:**
జీలుగ విత్తనాలు సబ్సిడిపై అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి కె.శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జీలుగ విత్తనాలు ఎకరాకు 12 కిలోలు వేసుకోవాలని, విత్తిన 40-45 రోజుల మధ్య ఏపుగా పెరిగిన పూత దశలో ఉన్న జీలుగను భూమిలో వేసి రోటవేటర్ సహాయంతో కలియదున్నాలని. అనంతరం 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ ను దుక్కిలో వేయాలని, దీంతో జీలుగ బాగా కుళ్లి సేంద్రియ ఎరువుగా తయారవుతుందని, ఈ సమయం లో నీరు ఉండేటట్లు చూసుకోవాలని ఎవో శ్రీనివాస రెడ్డి తెలిపారు. మండలంలో రాయితీపై 150 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, సబ్సిడీ పోను 30 కిలోల జీలుగ విత్తనాల బస్తాకు రూ.2137.50 చెల్లించి ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో తీసుకోవాలని, వ్యవసాయ విస్తరణాధికారి వద్ద పర్మిట్ తీసుకొని జీలుగ విత్తనాలు పొందాలని రైతులకు ఎవో సూచించారు

# సుందరయ్య పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) మే 19:**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు కృషి చేసిన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పేద పీడిత ప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య పోరాటాల స్ఫూర్తిని కొనసాగించాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు. మండలంలోని నిడిగొండలో సిపిఎం కార్యాలయం వద్ద పుచ్చలపల్లి సుందర 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం నాయకులు సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లరి %శీ%చారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తూడి ఐలయ్య, నామాల యాదగిరి, గోపగోని వెంకటేశ్వర్లు, తోకల వె%శీ%కట రెడ్డి,సుజాత, లింగాల రవి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న సన్నిధిలోని గోశాలకు గడ్డి కట్టలు తరలింపు

## - అభినందనలు తెలిపిన మాజీ జెడ్పీటిసి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 19 అక్షరం న్యూస్:**
కల్వచర్ల గ్రామంలోని గోకులనగర్ కి చెందిన శీలం సంధ్య మల్లేష్ యాదవ్ తన పొలం లోని గడ్డిని కట్టలుగా చేసి తన స్వంత ఖర్చులతో ట్రాక్టర్ లో లోడ్ చేసుకొని వేములవాడ లోని రాజన్న సన్నిధిలోని గోశాలకు వెళ్తున్న వాహనాన్ని మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ప్రారంభించడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ వేములవాడలో గోశాలలో గోవులకు తిండి లేక ఇబ్బంది పడుతున్నట్టు గతంలో చూసాము గత సంవత్సరం పోషణ భారంతో ఆవులను రైతులకు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది.రైతులు పొలాల్లో గడ్డి కలబెట్టకుండా గోశాలకు పంపాలని విజ్ఞప్తి చేస్తూ గతంలో వచ్చిన వార్తలను చూసి చలించిన శీలం సంధ్య మల్లేష్ యాదవ్ దంపతులు తమ వంతుగా మూగ జీవాల గురించి ఆలోచించి గోశాలకు తన స్వంత ఖర్చులతో గడ్డి కట్టలను తీసుకొనివెళ్తునందుకు గ్రామ ప్రజలతో పాటు అభినందిస్తూ వేములవాడ రాజన్న ఆశీస్సులు వారి కుటుంబానికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యమంలో మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య,కొట్టే రమేష్,గోవింద్, వొడితల శ్రీనివాస్,యాదగిరి ఓదెలు,దేవులపల్లి శంకర్,పడాల ప్రసాద్, వోడితల రవి,ఉదురుకోట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి నది పుష్కరాలకు వెళ్తున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కి బిజెపి శ్రేణుల ఘన స్వాగతం





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 19 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సోమవారం పుష్కర స్నానికి వెళ్తున్న సందర్భంగా గోదావరిఖని బస్టాండ్ వద్ద రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.అనంతరం వారితో పాటుగా పుష్కర స్నానాకి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి, కోమల మహేష్,పిడుగు కృష్ణ,తోట కుమారస్వామి,కోడూరి రమేష్,మచ్చ విశ్వాస్ మరియు తిలక్ నగర్ మండల అధ్యక్షులు ఐత పవన్,లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ,పంగ రవి,అందె రాజకుమార్ చారి,పవన్ సాయి,జక్కుల భాస్కర్,పద్మ, మెరుగు శ్రీనివాస్,బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా అలువాల రాజేందర్




పెద్దపల్లి టౌన్ మే 19 అక్షరం న్యూస్
చాకలి ఐలమ్మ పోరాట యోధురాలి ఆశయ సాధనే లక్ష్యంగా, మన రజక సంఘ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతారని ఆశిస్తూ రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి గా పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన అలువాల రాజేందర్ ని నియమించడం జరిగిందని. ఈ నియామకం తక్షణమే అమలోకి వస్తుందని రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలువాల రాజేందర్ మాట్లాడుతూ నా నియమాకానికి సహకరించిన జాతీయ అద్యక్షులు కొల్లూరిమల్లేష్, రాష్ట్ర ఉప అద్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి, జిల్లా అద్యక్షులు బొడ్డుపల్లి రమేష్, మైలారం నాగరాజ్, నవీన్, కుమార స్వామి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అమృత ఫలం.. ఐస్ ఆపిల్!



తాటి ముంజలు.. ఎండకాలంలో మాత్రమే లభించే అమృత ఫలాలు. చూసేందుకు తెల్లని మంచు ముద్దలా నోట్లో వేసుకుంటే కరిగిపోయే వీటిని 'ఐస్ యాపిల్' అని పిలుస్తారు. ఎన్నో పోషకాలు, విటమిన్లతో నిండిన ఈ పండ్లు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందిస్తాయి. తాటి ముంజల్లో యాంటి ఇన్‌ఫ్లమేటరీ, యాంటి బ్యాక్టీరియల్, యాంటి క్యాన్సర్, యాంటి డయాబెటిక్ లక్షణాలు అధికం. ఇవి.. వివిధ వ్యాధులను దరిచేరనీయకుండా.. మన ఆరోగ్యానికి భరోసా కల్పిస్తాయి. తాటిముంజల్లో నీటి శాతం ఎక్కువ. కాబట్టి, వేసవిలో డీహైడ్రేషన్‌ను సమర్థంగా నివారిస్తాయి. వడదెబ్బకు గురైనవారికి తక్షణ ఉపశమనం అందిస్తాయి. శరీరానికి కావాల్సిన మినరల్స్, చక్కెర పదార్థాలను సమతుల్యం చేస్తాయి. శరీరాన్ని చల్లబరచడంతోపాటు రోగ నిరోధక శక్తిని పెంచడంలోనూ సహాయపడతాయి. ఇందులో అధికంగా లభించే ఫైబర్.. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.ఇక తక్కువ కేలరీలతో కూడిన తాటిముంజలు బరువు తగ్గడంలోనూ సాయపడతాయి. ముంజల్లో లభించే యాంటి ఆక్సిడెంట్లు.. చర్మ ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. ఫైటోకెమికల్స్, ఆంథోసయనిన్ లాంటివి శరీరంలో వివిధ రకాల ట్యూమర్స్, బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేస్తాయి. వీటిని తాటి ముంజలు నిర్మూలిస్తాయని పలు పరిశోధనల్లో తేలింది. అందుకే, ఐస్ యాపిల్స్‌ను రెగ్యులర్‌గా తినేవారు.. వివిధ క్యాన్సర్ల బారిన పడకుండా ఉంటారని పరిశోధకులు చెబుతున్నారు. ఇక ఇందులోని పొటాషియం.. కాలేయ సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది.ఇక చాలామంది గర్భిణులు మలబద్ధకం, అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. అలాంటివాళ్లు తాటిముంజలను తీసుకు ంటే.. వారి జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. అసిడిటీ, మలబద్ధకం తగ్గుముఖం పడతాయి. ఎండల్లో తిరగడం వల్ల ముఖంపై వచ్చే చిన్నచిన్న మొటిమల్లాంటి పొక్కులను తాటి ముంజలు సమర్థంగా అడ్డుకుంటాయి. అయితే, కొందరు ముంజలపై గోధుమ రంగులో ఉండే పొట్టును తీసేసి.. కేవలం తెల్లటి పదార్థాన్ని మాత్రమే తింటారు. కానీ, ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయని, అది ఆరోగ్యానికి మరింత మంచిదంటున్నారు నిపుణులు.

# ఎండలో పావుగంటైనా..



నమస్తే మేడం. వేసవిలో ఎండలు ఎక్కువగా ఉంటాయి కదా! ఇతర దేశాల్లాగే మనమూ ఈ సమయంలో శరీరానికి విటమిన్-డిని ఎక్కువగా అందించవచ్చా. అలా అయితే ఏ సమయంలో ఎండలో గడపాలి. దాన్ని శోషించుకునేందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుపగలరు.మనది సమశీతోష్ణ మండలం. చక్కగా సూర్యుడు ప్రతిరోజూ ఉదయించి ఎన్నో గంటలు ఉంటాడు. నిజానికి ఇలాంటి వాతావరణంలో విటమిన్-డి లోపం రాకూడదు. కానీ మనం కేవలం నీడ పట్టునే ఉండటం వల్ల ఈ సమస్య వస్తుంది. సహజంగా సూర్యకాంతి నేరుగా చర్మానికి తాకినప్పుడు శరీరంలో విటమిన్-డి ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఒక రోజులో కనీసం పావుగంట ఇలా శరీరం మీద ఎండ పడేలా చూసుకోవాలి. భారతదేశంలో ఉన్నవాళ్లకు ఏడాదంతా విటమిన్-డి వస్తుంది.మంచు దేశాల్లోలాగా మనకు ఎండకాలంలో మాత్రమే ప్రత్యేకంగా ఇది అందుతుంది అన్నది ఏం ఉండదు. కాకపోతే వేసవిలో పగటి సమయం ఎక్కువగా ఉండటం వల్ల సాధారణం కన్నా ఎక్కువగా ఎండకు ఎక్స్‌పోజ్ అవుతాం. కాబట్టి ఈ సమయంలో విటమిన్ స్థాయులు పెరుగుతాయి. ఇక, వేసవిలో విటమిన్-డి కావాలనుకున్నప్పుడు ఉదయం ఆరున్నర ఏడు నుంచి తొమ్మిది గంటల మధ్య, సాయంకాలం అయిదు తర్వాత ఎండలో ఉండటం మంచిది. వేడి ఎక్కువ ఉన్న సమయంలో బయటికి వెళ్లకపోవడమే ఉత్తమం. లేకపోతే శరీరం డీ హైడ్రేషన్ బారినపడే ప్రమాదం ఉంటుంది. ఇక విటమిన్-డి శోషణలో చర్మపు రంగు అన్నది కూడా ముఖ్యమే. అంటే లేత రంగు చర్మ ఛాయ ఉన్నవాళ్లతో పోలిస్తే ముదురు రంగు చర్మం ఉన్నవాళ్లలో డి విటమిన్ శోషణకు ఎక్కువ సమయం పడుతుంది. అందుకే తెల్లవాళ్లతో పోలిస్తే మనలాంటి ఆసియా దేశాల వారు మరికాస్త ఎక్కువ సేపు ఎండలో గడపాలి. అలాగే విటమిన్-డి మన శరీరంలో సమృద్ధిగా తయారవ్వాలంటే పండ్లూ, కుకూరలూ, మాంసకృత్తులూ కలగలిపిన సమతులాహారం తీసుకోవడం తప్పనిసరి.

# పాకిస్థాన్, గల్ఫ్ దేశాలకు సాయం చేసిన ఆర్బీఐ.. ఎందుకంటే..



భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఇటీవల కాల్పుల విరమణ ఒప్పందం జరిగినప్పటికీ పాకిస్థాన్ మాత్రం తన బుద్ధిని మార్చుకోవడం లేదు. మళ్లీ అప్పుడప్పుడు కాల్పులకు తెగబడుతోంది. ఈ రెండు దేశాల మధ్య 1947లో జరిగిన విభజన తర్వాత భారత్.. పాకిస్థాన్ సహా గల్ఫ్ దేశాలకు కూడా సాయం చేసింది. ఆ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

ఇటీవల భారత్, పాకిస్థాన్ ఘర్షణల తర్వాత ఇరు దేశాల గురించి అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే భారతదేశం, పాకిస్థాన్‌ల మధ్య 1947లో జరిగిన విభజన గురించి ఓ ఆకస్తికర విషయం తెలిసింది. ఈ విభజనలో రాడ్‌క్లిఫ్ లైన్ కీలక పాత్ర పోషించగా, దీనిని బ్రిటిష్ న్యాయవాది సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ రూపొందించారు. ఈ రేఖ పంజాబ్, బెంగాల్ ప్రాంతాలను భారతదేశం, పాకిస్థాన్‌గా విభజించింది. అయితే, ఈ రేఖ రెండు దేశాలకు అవసరమైన వనరులను నిజంగా అందించిందా? ఈ రేఖను రూపొందించిన రాడ్‌క్లిఫ్ ఎన్నడూ భారతదేశాన్ని సందర్శించలేదు. విభజన తర్వాత, పాకిస్థాన్ అనేక ఆర్థిక, మౌలిక సవాళ్లను ఎదుర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో భారతదేశం తన పొరుగు దేశానికి ఎలాంటి సాయాన్ని అందించిందనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

విభజన, ఆర్థిక సవాళ్లు1947లో భారత స్వాతంత్ర చట్టం ద్వారా భారతదేశం, పాకిస్థాన్ రెండు స్వతంత్ర దేశాలు ఏర్పడ్డాయి. ఈ విభజన మతపరంగా జరిగింది. దీనిలో రాడ్‌క్లిఫ్ లైన్ రెండు దేశాల సరిహద్దులను నిర్ణయించింది. అయితే, ఈ విభజన పాకిస్థాన్‌కు అనేక సవాళ్లను తెచ్చిపెట్టింది. కొత్తగా ఏర్పడిన పాకిస్థాన్‌కు కేంద్ర బ్యాంక్, ఆర్థిక వ్యవస్థ లేదా కరెన్సీ ముద్రణ సౌకర్యాలు లేవు. ఇలాంటి పరిస్థితుల్లో భారతదేశం తన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా పాకిస్థాన్‌కు సహాయం అందించింది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహాయం..1947 ఆగస్టు నుంచి 1948 సెప్టెంబరు వరకు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాకిస్థాన్ కోసం కరెన్సీ నోట్లను ముద్రించింది. విభజన సమయంలో, పాకిస్థాన్‌కు సొంత కేంద్ర బ్యాంక్ ఏర్పాటు చేసే సామర్థ్యం లేకపోవడంతో, భారత రిజర్వ్ బ్యాంక్ రెండు దేశాలకు ఉమ్మడి కేంద్ర బ్యాంక్‌గా వ్యవహరించింది. ఈ విషయాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ తన అధికారిక వెబ్‌సైట్‌లో స్పష్టంగా పేర్కొంది. 1947 ఆగస్టు 14న, అవిభక్త భారతదేశ గవర్నర్-జనరల్ "పాకిస్థాన్ (మానిటరీ సిస్టమ్ అండ్ రిజర్వ్ బ్యాంక్) ఆర్డర్ 1947 కూడా జారీ చేశారు. ఈ ఆదేశం ప్రకారం, పాకిస్థాన్‌లో కేంద్ర బ్యాంక్ ఏర్పాటు అయ్యే వరకు %=దీ×% అన్ని కరెన్సీ సంబంధిత విషయాలను నిర్వహించింది.

గల్ఫ్ దేశాలకు కూడా.. ఈ క్రమంలో 1948 సెప్టెంబరు 30 వరకు, %=దీ×% భారతదేశం, పాకిస్థాన్ రెండింటికీ ఉమ్మడి కేంద్ర బ్యాంకుగా పనిచేసింది. ఈ సమయంలో %=దీ×% పాకిస్థాన్ అన్ని ఆర్థిక అవసరాలను తీర్చడంతో పాటు దాని ద్రవ్య వ్యవస్థను నిర్వహించింది. ఈ సమయంలో %=దీ×% లాహోర్‌లో ఒక కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసి తర్వాత మూసివేశారు. %=దీ×% సేవలు కేవలం పాకిస్థాన్‌కు మాత్రమే పరిమితం కాలేదు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (%ఖూజు%), ఒమన్, బహ్రెయిన్ వంటి గల్ఫ్ దేశాల కోసం కూడా %=దీ×% కరెన్సీ నోట్లను ముద్రించింది. 1967 వరకు గల్ఫ్ దేశాలు భారతీయ రూపాయిని తమ కరెన్సీగా ఉపయోగించాయి. ఈ వాస్తవం %=దీ×% విస్తృత ప్రభావాన్ని, ఆర్థిక నైపుణ్యాన్ని తెలియజేస్తుందని చెప్పవచ్చు.

# మళ్లీ పడిపోయిన పసిడి..గరిష్టం నుంచి భారీగా తగ్గుదల..



దేశంలో గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే నేడు (మే 15, 2025న) పసిడి ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. ఇదే సమయంలో వెండి ధరలు మాత్రం స్థిరంగా కొనసాగుతుండటం విశేషం. ఈ ధరల నేపథ్యంలో హైదరాబాద్, విజయవాడలో తాజాగా 24 క్యారెట్ల పసిడి ధర రూ.2130 తగ్గిపోగా, 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 1950 స్థాయిలో తగ్గింది. ఈ క్రమంలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.93,930 స్థాయికి చేరుకోగా, 22 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ.86,100గా ఉంది.దేశంలోని ఇతర నగరాల్లో బంగారం ధరలున్యూఢిల్లీలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాములకు రూ.94,080 కాగా, 22 క్యారెట్ బంగారం రేటు రూ. 86,250గా ఉంది.ముంబై, చెన్నై, కొల్ కత్తా, బెంగళూరు, భువనేశ్వర్ ప్రాంతాల్లో 24 క్యారెట్ గోల్డ్ రేటు రూ.93,930 ఉండగా, 22 క్యారెట్ పసిడి రూ.86,100గా ఉంది.నగరాలను బట్టి ఈ ధరలు కాస్త మారుతుంటాయి. కానీ ఇది సాధారణంగా మార్కెట్ డిమాండ్, పన్నులు, సరఫరా, ఇతర ఆర్థిక కారకాలపై ఆధారపడి ఉంటుంది. ధరలు.. ఇక వెండి ధరలు మాత్రం ప్రస్తుతం స్థిరంగా ఉన్నాయి. మే 15, 2025న ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.97,000గా ఉంది. ఇది గత 24 గంటలలో ఏ మార్పు లేకుండా ఉంది.బంగారం, వెండి ధరల ప్రభావం. బంగారం, వెండి ధరలు భారతీయ ఆర్థిక వ్యవస్థపై ప్రభావితం చూపిస్తాయి. ఎలాగంటే ఈ ధరలు పెరిగితే లేదా తగ్గితే, దానికి సంబంధించిన చెల్లింపులలో మార్పులు వస్తాయి. బంగారంను అనేక మంది కూడా పెట్టుబడి సాధనంగా భావిస్తున్నారు. దీంతో దీనికి క్రమంగా డిమాండ్ పెరుగుతోంది. వెండి కూడా వినియోగంలో ప్రస్తుతం ప్రధాన వస్తువులలో ఒకటిగా మారింది. ప్రత్యేకంగా బంగారం ధరలు పెరిగితే అనేక మంది వెండి వైపు మొగ్గు చూపుతారు. వీటి కొనుగోళ్లు ఒక్కసారిగా పెరిగితే ధరలు, కొనుగోళ్ల విషయంలో కూడా మార్పులు వస్తాయి.భవిష్యత్తులో బంగారం ధరలు..ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిణామాలు, దేశంలో భౌగోళిక, రాజకీయ పరిస్థితులు కూడా బంగారం, వెండి ధరలను ప్రభావితం చేస్తాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తులు వీటి ధరలు పెరగవచ్చని పలువురు చెబుతుండగా, మరికొంత మంది మాత్రం తగ్గుతాయని అంటున్నారు. బంగారం, వెండి ధరలు పెరిగినా లేదా తగ్గినా పెట్టుబడిదారులు, వినియోగదారులు ఎప్పటికప్పుడూ మార్కెట్ ట్రెండ్‌ను పరిశీలించి కొనుగోళ్ల విషయంలో నిర్ణయం తీసుకోవాలి.

# బిజినెస్

## స్టాక్ మార్కెట్లకు భారీ లాభాలు..

### 1200 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్



ఉదయం నష్టాలతో ప్రారంభమైన దేశీయ సూచీలు ఆ తర్వాత భారీ లాభాల్లోకి దూసుకొచ్చాయి. అమెరికా-భారత్ ట్రేడ్ డీల్ కుదిరే వీలుందని వార్తలు రావడం మార్కెట్ సెంటిమెంట్‌ను పెంచింది. అలాగే మెటల్, ఆటో, రియాల్టీ, ఐటీ రంగాల్లో భారీ కొనుగోళ్లు మార్కెట్‌కు బూస్టింగ్ ఇచ్చాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ గురువారం భారీ లాభాలను ఆర్జించాయి. గురువారం సెన్సెక్స్ 1200 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ కూడా అదే బాటలో నడిచి 395 పాయింట్లు పైకి ఎగబాకింది. బుధవారం ముగింపు (81, 330)తో పోల్చుకుంటే దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఉదయం అంతా లాభ, నష్టాలతో దోబూచులాడింది. అయితే మధ్యాహ్నం తర్వాత లాభాల్లోకి దూసుకొచ్చింది. మెటల్, ఆటో, రియాల్టీ, ఐటీ రంగాల్లో కొనుగోళ్లు సెన్సెక్స్‌ను ముందుకు నడిపించాయి. ఇంట్రాడే కనిష్టంతో పోల్చుకుంటే ఏకంగా 2000 పాయింట్లు పైకి ఎగబాకింది. చివరకు 1200 పాయింట్ల లాభంతో 82, 530 వద్ద రోజును ముగించింది. చాలా రోజుల తర్వాత 82 వేలకు పైన ముగిసింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 395 పాయింట్ల లాభంతో 25, 062 వద్ద రోజును ముగించింది. సెన్సెక్స్‌లో హీరో మోటోకార్ప్, హెచ్‌ఎఫ్‌సీఎల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ముత్తూట్ ఫైనాన్స్, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్, సీఈఎస్‌సీ, బీఎస్ఈ లిమిటెడ్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 394 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 554 పాయింట్లు ఎగబాకింది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## తాలింపు నుంచి తండూరి దాకా...

పాకశాస్త్ర గ్రంథాల్లో వంటకాలకు తాలితం, భృష్టకం, స్విన్నం, శుష్కం, బహురసం, తందూరు, వంటితం, శూల్యం, పుటపాకం ఇలా అనేక పద్ధతులున్నాయి. ఇప్పుడు వాటి పేర్లను ఒకసారి గుర్తుచేసుకుందాం.

తాలింపు నుంచి తండూరి దాకా...

"తాలితం భృష్టకం స్విన్నం శుష్కం
బహురసం స్భృతమ్
తాందూరం వంటితం చైవం శూల్యం
చ పుటపాకస్య .."

పాకశాస్త్ర గ్రంథాల్లో వంటకాలకు తాలితం, భృష్టకం, స్విన్నం, శుష్కం, బహురసం, తందూరు, వంటితం, శూల్యం, పుటపాకం ఇలా అనేక పద్ధతులున్నాయి. ఇప్పుడు వాటి పేర్లను ఒకసారి గుర్తుచేసుకుందాం.

తాలితం (ఫ్రైయింగ్): ఇది మూడు రకాలుగా ఉంటుంది:

షాలో ఫ్రై: కొద్దిగా నూనె వేసి తాలింపు గింజలు వేగించటం. ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

డీప్ ఫ్రై: సమోసాలు, వడలు, పూరీల్లాంటివి ఎక్కువ నూనెలో వేగించటం. దీనివలన ఫ్రీరాడికల్స్, ఫ్రీ ఫ్యాటీ యాసిడ్స్ ఆ వంటకంలో చేరతాయి. ఆరోగ్యానికి హాని.

పాన్ ఫ్రై: అట్లు, దోసెలు వంటివి పెనం మీద కొద్దిగా నూనె వేసి కాల్చడం. నూనె పరిమితంగా వాడితే ఆరోగ్యకరం.

భృష్టకం (డ్రై రోస్టింగ్): నెయ్యి/నూనె లేకుండా భాండీలో వేగించటం భృష్టకం. ఇది రెండు రకాలు:

డ్రై రోస్టింగ్: నూనె లేకుండా వేరుశనగలు, జీలకర్ర లాంటి గింజల్ని లేదా ఆధాన్యాన్ని భాండీలో వేగించటం.

టోస్టింగ్: బ్రెడ్, ఉల్లిపాయ ముక్కల్లాంటివి కొద్దిగా కాల్చడం. ఇది తేలికగా అరిగేలా చేస్తుంది.

స్విన్నం (బాయిలింగ్/స్టీమింగ్): తగినన్ని నీళ్లు పోసి తక్కువ ఉష్ణోగ్రత వద్ద వండటం స్విన్నం. ఉదా: గంజివార్చిన అన్నం. ఇది ఆహారాన్ని అరిగేలా చేస్తుంది.

స్టీమింగ్: ఇడ్లీ, కుడుముల వంటివి నీటి ఆవిరితో వండటం. పోషకాలు పదిలంగా ఉంటాయి

శుష్కం (స్టిర్ ఫ్రైయింగ్): చాలా కొద్దిగా నూనె వేసి, తరిగిన కూరగాయలు వేసి మూతపెట్టి సన్నమంట మీద ఉమ్మగిలపెట్టడం. ఆరోగ్యకరమైన విధానం ఇది.

బహురసం (సిమ్మరింగ్): ఎక్కువ నీళ్లలో ఎక్కువ కూరగాయముక్కలు లేదా మాంసం వేసి ఉడికించిన పులుసు లాంటివి! ఇది ఆరోగ్యకర విధానం. పాలలో బియ్యం వేసి పరమాన్నం కాయటాన్ని 'పోచింగ్' అంటారు. కూరగాయల ముక్కల్లో చింతపండు రసం పోసి పులుసుకూర ఉడికించటాన్ని 'స్ట్యూయింగ్' అంటారు.


తందూరం: ఈ పేరు పర్షియన్ మూలాల్లోంచి వచ్చిందని చెప్తారు. కానీ, సంస్కృతంలో తండకః అంటే, తులసి కోటలాంటి చిన్న స్తంభాకృతి అని! ఈ ఆకారంలోని పొయ్యిలో మంట మీద నాన్, రోటీలను కాల్చే విధానాన్ని తందూరం అని పిలిచి ఉండవచ్చు. ఈ పద్ధతిలో వండినవి తేలికగా అరుగుతాయి.

వంటితం (బ్రైజింగ్): కొద్దిగా నూనె వేసి సన్నసెగన బెండకాయ వేపుడు, చేమదుంపల వేపుడు లాంటివి వేగించే ప్రక్రియ.

శూల్యం (బార్బెక్యూ): శూలానికి లేదా కడ్డీకి మాంసం ముక్కల్ని గుచ్చి మంట మీద కాల్చటం. ఇది బార్బెక్యూ వంట పద్ధతి. ఆదిమ మానవుడు అనుసరించిన విధానం ఇది! మాంసం తేలికగా అరుగుతుంది. దీన్ని బిబిక్యూ అని, బాబీ అని ముద్దుగా పిలుస్తున్నారిప్పుడు.

పుటపాకం (పిట్ బార్బెక్యూ): భూమిలో గుంట తీసి వంటపదార్థాలను కాల్చే విధానం పిత్తలకుండ పద్ధతి.

ఇన్ని పద్ధతులున్న సంస్కృతిలో ఈ వంటకాలన్నింటికీ తగిన పేర్లు ఉన్నాయి. ఈ పదాలు తిరిగి మన వంటింట్లోకి రావాలంటే వాటి గురించిన అవగాహన అవసరం. డీప్ ఫ్రై, గ్రిల్లింగ్, బేకింగ్ అన్నవే కాదు, తాలితం, స్విన్నం, భృష్టకం కూడా మన ఆహార కథను



## కొత్తిమీర చట్నీ



కొత్తిమీర తరుగు- కప్పు, పచ్చి మిర్చి- మూడు, వేరుశనగ పప్పు- స్పూను, అల్లం- కాస్త, వెల్లుల్లి- కాస్త, పుదీనా ఆకులు- అరకప్పు, పోపు గింజలు- స్పూను

కావలసిన పదార్థాలు: కొత్తిమీర తరుగు- కప్పు, పచ్చి మిర్చి- మూడు, వేరుశనగ పప్పు- స్పూను, అల్లం- కాస్త, వెల్లుల్లి- కాస్త, పుదీనా ఆకులు- అరకప్పు, పోపు గింజలు- స్పూను, నిమ్మరసం- స్పూను, ఉప్పు, నీళ్లు, నూనె- తగినంత. తయారుచేసే విధానం: ముందుగా వేరుశనగపప్పు, పచ్చి మిర్చీ, అల్లం, వెల్లుల్లిని మెత్తగా రుబ్బుకోవాలి. ఈ మిశ్రమంలోనే కొత్తిమీర, పుదీనా, నిమ్మరసం, నీళ్లు కలిపి రుబ్బాలి. దీన్ని ఓ గిన్నెలోకి తీసుకుని పోపు వేస్తే కొత్తిమీర చట్నీ రెడీ.

## తొక్కుడు ఊరగాయ



మామిడికాయలు పుల్లనివి - నాలుగు, ఉప్పు - పావుకప్పు, కారం - అరకప్పు, పసుపు - పావు టీస్పూన్, మెంతిపొడి - రెండు టీస్పూన్లు, ఆవపొడి - రెండు టీస్పూన్లు,

కావలసినవి: మామిడికాయలు పుల్లనివి - నాలుగు, ఉప్పు - పావుకప్పు, కారం - అరకప్పు, పసుపు - పావు టీస్పూన్, మెంతిపొడి - రెండు టీస్పూన్లు, ఆవపొడి - రెండు టీస్పూన్లు, నూనె - ఒకటిన్నర కప్పు, ఎండుమిర్చి - రెండు, ఇంగువ - అర టీస్పూన్. తయారీ విధానం: మామిడికాయలను ముక్కలుగా తరిగి ఎండలో పెట్టుకోవాలి. తడి లేకుండా ఆరిన తరువాత కొద్ది కొద్దిగా ముక్కలు, ఉప్పు గ్రైండ్ చేసుకుంటూ(మరీ మెత్తగా కాకుండా ముక్కలు కాస్తనలిగేలా) ముద్దలా చేసుకోవాలి. తరువాత మెంతిపొడి, ఆవపొడి, పసుపు కలుపుకోవాలి.ఆ ముద్దపై కారం పోసి ఉంచుకోవాలి. స్టవ్‌పై బాణలి పెట్టి నూనె పోసి వేడి అయ్యాక ఎండుమిర్చి, ఇంగువ వేయాలి. ఈ పోపుని మామిడికాయ మిశ్రమంలో కలుపుకొంటే కమ్మటి తొక్కుడు పచ్చడి రెడీ.

## జర్నలిస్ట్ ల రాష్ట్ర రజతోత్సవ సభలను జయప్రదం చేయండి ..

- హైదరాబాద్ లో జరిగే మహాసభలకు జర్నలిస్టులు భారీగా తరలి రండి..
- టీయూడబ్ల్యూజే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ.. చిర్రా రవి

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 19 (అక్షరంన్యూస్)

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల రజతోత్సవ వేదికలు హైదరాబాద్ లో పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నామని, ఈ సభలను జర్నలిస్టులు విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ,చిర్రా రవి లు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని శ్రీ రక్ష రిహాబ్ బుద్ధ సెంటర్ లో యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం తమ యూనియన్ పనిచేస్తూ వస్తుందని తెలిపారు. ఈనెల 31న హైదరాబాద్ లో జరిగే పి జె ఎఫ్ రజతోత్సవ సభకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని అందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు. పండగ వాతావరణం తలపించే రీతిలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో జర్నలిస్టులను చైతన్య పరుస్తూ రజతోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశం లో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ఆర్ టీవీ జిల్లా బ్యూరో బి.ఉదయ్, వనం నాగయ్య, టి. ఎస్.చక్రవర్తి,మందుల ఉపేందర్ ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షుకార్యదర్శిలు యలమండల జగదీష్, కర్రిషా అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు శ్రీధర్ శర్మ ,హరీష్, , ముత్యాల కోటేశ్వరరావు , బిక్కీగోపి, మూలజీవన్ రెడ్డి,వెంకటకృష్ణ, శేఖర్, నల్లమోతు శ్రీనివాస్ రావు, సాయి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, కిరణ్, ప్రజావాక్యం వెంకటేశ్వర్లు, మోహన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాలు తొలగించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం...




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 19 (అక్షరంన్యూస్)

ఖమ్మం స్థానిక సరితా క్లీనిక్ సెంటర్ పై భాగాన ఉన్న గుట్టపై అత్యంత ప్రమాదకరంగా వున్న విద్యుత్ స్తంభాలు తొలగించి వాటి స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కార్పొరేషన్ కమిషనర్ కు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ 52 వ డివిజన్ సరితా క్లీనిక్ సెంటర్ గుట్టపై దశాబ్దాలుగా అనేక వందల కుటుంబాలు నివాసం వుంటాయని కానీ వారికి కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో కార్పొరేషన్ అధికారులు విఫలం చెందారు అని ఆరోపించారు. కార్పొరేషన్ కార్యాలయానికి కూత వేటు దూరంలోనే ఈ ప్రాంతం వుందని, నగరంలో నడి సెంటర్ లో ఈ గుట్ట ప్రజలు వున్నా వారికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యాలు కనపడుతున్నాయి అని ఆరోపించారు. గాలి దుమ్ము వచ్చినప్పుడు చాలా సందర్భాల్లో అక్కడ వున్న రెండు విద్యుత్ స్తంభాలు పూర్తిగా ఒరిగి ఇండ్ల పై పడే ప్రమాదం ఉంది అని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకుని వాటిని తొలగించి వాటి స్థానంలో నూతన స్తంబాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, ఎస్ కె చిన్న హుస్సేన్, బిక్షం, రమాదేవి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే : సతీష్ కుమార్



కరీంనగర్ /చిగురుమామిడి/ మే 19 (అక్షరం న్యూస్)

చిగురు మామిడి మండలం చిన్న ముల్కనూరు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఎల్లమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మగా వారిని వేడుకున్నట్లు వారు తెలిపారు. ఆయన వెంట సింగిల్ విండో చైర్మన్ గంగ వెంకట రమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ పెసరు జమున, గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య స్ఫూర్తి తో ఉద్యమిస్తాము

### సీపీఎం పార్టీ ప్రజాసంఘాల కన్వీనర్ గంగిపల్లి కుమార్



చొప్పదండి/ కరీంనగర్, మే 19 (అక్షరం న్యూస్)

స్వాతంత్ర సమరయోధుడు,వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పీడిత ప్రజల వేగుచుక్క, కమ్యూనిస్టు గాంధీ,కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో చొప్పదండి మండలంలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం పార్టీ ప్రజా సంఘాల కన్వీనర్ గంగి పల్లి కుమార్ అన్నారు.సోమవారం రోజున పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో చొప్పదండి మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా గంగిపల్లి కుమారు మాట్లాడుతూ పేదల పక్షపాతి, కార్మిక,కర్షక ఉద్యమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు.సమాజం పట్ల అతనికి ఉన్న ప్రేమ వర్ణించలేనిదని, పిల్లలు పుడితే స్వార్థం ఏర్పడుతుంది అని కుటుంబ నియంత్రణ చేసుకొని సమాజం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహానీయులని అన్నారు. అగ్రవర్ణాలలో పుట్టి పేరు చివరన రెడ్డి అనే పదాన్ని తొలగించుకొని కుల మతాలకతీతంగా, సమ సమాజ స్థాపనకు కృషి చేశారని , ఆనాటి కాలంలోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారని, కిరాణం కొట్టు పెట్టి లాభాలు లేకుండా పేద ప్రజలకు సరుకులు అందించారని, పార్లమెంటుకు సైతం సైకిల్ మీద వెళుతూ తన నిరాడంబరతను చాటుకున్న మహనీయులని అన్నారు.

కుటుంబం నుండి తనకు సంక్రమించిన ఆస్తిని సైతం పేదలకు పంచిన గొప్ప వ్యక్తిఅని, ఆయన సేవలను కొనియాడారు. కూలి సంఘాలు ఏర్పాటు చేసి, కనీస వేతనాల కోసం, రైతులకు గిట్టుబాటు ధర కోసం పోరాడారని, వీర తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది పేదలను ఏకం చేసి, పోరాడిన వీరుడని అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ కుల వ్యవస్థను అంటరానితనాన్ని, అసమానతలను చిన్నతనంలోనే ఎదిరించాడన్నారు. నిత్యం ప్రజల కోసమే పరితపించిన గొప్ప మానవతావాది అన్నారు. దండాలు పెట్టే చేతులతో జెండాలు పట్టించి చెప్పు కింది బతుకులను నిప్పుల్లా మండించిన ధీరుడు అన్నారు. ఎదురించడం తెలియని పీడితులకు పిడికిళ్ళు బిగించడం నేర్పాడన్నారు.మట్టి మనుషుల నుండి మహనీయులను తయారు చేశాడన్నారు. తెలంగాణ మాగాణంలో విప్లవాల విత్తనాలు చల్లి వీర గాథల్ని పండించిన యుద్ధ సేనాని సుందరయ్య అని కొనియాడారు.

తెలంగాణతో సుందరయ్యది విడదీయరాని విప్లవ బంధం అన్నారు. దేశానికి మతతత్వం రాజకీయాల్లో చేటు అని ఆనాడే చెప్పారన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రతి అంశాన్ని మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తుందన్నారు. దోపిడి పై, పీడనపై పోరు సల్పడమే సుందరయ్యకు నిజమైన నివాళి అన్నారు. సుందరయ్య స్ఫూర్తితో మండలంలో బలమైన వర్గ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. సుందరయ్య నిరంతరం పేదల పక్షపాతిగా తన జీవితాన్ని త్యాగం చేశారని నేటి సమాజంలో ఎదురవుతున్న ప్రజా సమస్యలపై పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో శ్రీనివాస్క,నకయ్య,చంద్రారెడ్డి శేఖర్ తదితరులు, నాగభూషణం,కృష్ణ హరి శంకర్ అశోక్ పెద్ది రవి కనకరాజు రమేష్ అంజయ్య కనకయ్య, పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో జిల్లాలో బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తాం...





- పోతినేని, నున్న
- సిపిఎం ఖానాపురం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో
- సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా
- 40 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లు సుందరయ్య
- బొమ్మ ఉన్న టీ షర్టు ధరించి 40 జెండాలతో ఖమ్మం నగరంలో భారీ ర్యాలీ ...
- సిపిఎం పార్టీలో భారీ చేరికలు...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 19( అక్షరంన్యూస్)

ఖానాపురం హవేలి: దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతి సందర్భంగా సిపిఎం ఖానాపురం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు క్రాస్ రోడ్ నుండి ఇందిరా నగర్ లో ఉన్న సిపిఎం పార్టీ ఆఫీస్ వరకు ఎర్రదండు కవాతు నిర్వహించి అనంతరం సిపిఎం హవేలీ కమిటీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ నేడు భారతదేశ అత్యంత క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కొంటుందని ఈ పరిస్థితులకు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వమే కారణమని, దేశంలో శాంతి భద్రతలు అదుపులో లేకుండా చేసి దేశంలో ఉన్న ప్రజలను హిందూ ముస్లింలుగా విభజించి మత కల్లోలాలు సృష్టించటం కోసం ఉగ్రవాదాన్ని అడ్డంపెట్టుకుని ఈ దేశంలో శాంతి లేకుండా చేస్తున్నారని వారు విమర్శించారు. ఈ టెర్రరిస్టు దాడులకు కేంద్రమే బాధ్యత వహించాలని దేశంలో శాంతి నలకలు పై విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో వామపక్షాలు బలహీనపడటం వల్ల, ప్రతిపక్షాలన్నా, ప్రజలన్నా,లెక్కలేని తనంతో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఈ దేశానికి వామపక్షాలేమని ప్రజలు నేడు గుర్తిస్తున్నారని, భవిష్యత్తులో మహానేత పుచ్చలపల్లి సుందరయ్య చూపిన మార్గంలో పయనిస్తూ, ఆయన ఆచరణలను తూచా తప్పకుండా పాటిస్తూ, ప్రజా సమస్యలపై పోరాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ ఈ జిల్లాలో బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. సుందరయ్య బాల్య దశలోనే అనేక రకాల పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నాడని తన 15 స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొని కమ్యూనిస్టు గాంధీగా పేరు తెచ్చుకున్నారని, ఈ దేశ స్వాతంత్రం కోసం అనేక సంవత్సరాలు జైలు జీవితాన్ని అజ్ఞాతవాసాన్ని ఆయన అనుభవించారని, అలాంటి పోరాట యోధుడు కామ్రేడ్



సుందరయ్య అని కొనియాడారు. పార్లమెంటరీ నేతగా ప్రతిపక్ష హోదాలో నెహ్రూ గారి ప్రభుత్వంతో సమస్యలపై కొట్లాడి, సాగునీటి రంగంలో ఆయన అనేక పరిశీలనలు, పరిశోధనలు చేసి అనేక సాగునీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేసి ప్రభుత్వానికి అందజేశారని దాని ఫలితంగానే నేడు అనేక సాగునీటి ప్రాజెక్టులు తెలంగాణలో ఏర్పడ్డాయని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి రూపకల్పన చేసి స్వయంగా గెరిల్లా దళాలు ఏర్పాటు చేసి భూస్వాములకు, జమీందారులకు, జాగిర్దారులకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి వీరోచిత పోరాటం చేసి తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూమిని స్వయంగా పగ్గాలతో కొలిచి పంచారని, 4000 గ్రామాల విముక్తి కి కారకులయ్యారని వారి సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సుందరయ్య తన సొంత జిల్లాలోనే వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి కూలీ సమస్యలపై భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడారని దళితుల పై జరుగుతున్న అంటరానితనానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి విజయం సాధించారని అన్నారు. దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీకి తొలి జాతీయ కార్యదర్శిగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేశారని, నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్ని ఆటంకాలు వచ్చినా అధిగమించి ఎలా పని చేయాలో విప్లవకారులుగా ఎలా పని చేయాలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారని అన్నారు.

### సిపిఎం పార్టీలో భారీ చేరికలు...

సిపిఎం పార్టీ ఖానాపురం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో నేడు జరిగిన సుందరయ్య 40 వర్ధంతి సందర్భంగా జరిగిన బహిరంగ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ గారు జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు గారి సమక్షంలో టేకులపల్లి ప్రాంతానికి చెందిన చిలకల వెంకటేశ్వర్లు, మరియు ఆయనతోపాటు మరి కొంతమంది పార్టీలో చేరడం జరిగింది. చిలకల వెంకటేశ్వర్లు గతంలో హవేలీ సిపిఎం పార్టీలో తురుకైన కార్యకర్తగా డివిజన్ స్థాయి నాయకుడిగా పనిచేశారు. ఈ సందర్భంగా చిలకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేను పార్టీని వీడిన నా హృదయంలో సిపిఎం పార్టీ తప్ప వేరే పార్టీకి చోటే లేదని, సిపిఎం పార్టీలోనే నైతిక విలువలు ఉంటాయని, నాయకులు చిత్తశుద్ధితో పనిచేస్తారని, పేద ప్రజల కోసం ఏదైనా చేయాలి అంటే అది సిపిఎం పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని నమ్మి మళ్ళీ తిరిగి నా సొంత ఇంటికి వచ్చినానని తెలిపారు. కన్నతల్లి లాంటి పార్టీని ఎర్రజెండాని నా తుది వరకు విడవబోనని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా చిలకల వెంకటేశ్వర్లు కి పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బొగ్గవీటి సరళ, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, పిన్నింటి రమ్య, తుమ్మ విష్ణువర్ధన్, పారుపల్లి ఝాన్సీ,ఎంఏ జబ్బార్, ఎస్కే మేరా సాహెబ్, ఎస్ నవీన్ రెడ్డి ,తాళ్లపల్లి కృష్ణ, బోడపట్ల సుదర్శన్, భూక్య శ్రీనివాస్, బత్తిన ఉపేందర్, ఎస్.కె నాగుల్ మీరా, వజినేపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు వెల్లంపల్లి వెంకట్రావు, యర్రా గోపి, గాలి వెంకటాద్రి కత్తుల అమరావతి పోతురాజు వెంకటి మరియు సిపిఎం పార్టీ హవేలీ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి...





- అర్జీలు వెంటనే పరిష్కరించాలి...
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 19 (అక్షరంన్యూస్)

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి అర్జీలను స్వీకరించారు.ఎం. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన 7వ తరగతి చదువుతున్న వి. దివ్య, తనకు బోనకల్ గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్.సి. అభివృద్ధి అధికారికి రాస్తూ వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

పెనుబల్లి మండలం తాళ్లపెంట గ్రామానికి చెందిన షేక్ ఉద్దండు సాహెబ్ తమ ఇంటి నుండి ఊర్లోకి వెళ్లకుండా అడ్డంగా కంచె కట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డివిజనల్ పంచాయతీ అధికారికి రాస్తూ విచారించి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం నగరానికి చెందిన సింగాల నాగమణి తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌజింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఖమ్మం నగరం బీకే బజార్ కు చెందిన ఏ. శ్రీ లక్ష్మి తనకు ఎవరూ లేరని అనాథగా ఒంటరిగా జీవిస్తున్నానని, తనకు ఉపాధి కల్పించాలని, అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు లేదా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.









### అధికారులు నిర్మాణాల పురోగతిని నిరంతరం పర్యవేక్షణ చేయాలి...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 19 (అక్షరంన్యూస్)

కొనిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. పైలెట్ గ్రామాల్లో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, కొనిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఇండ్ల లబ్ధిదారులతో నిర్మాణంలో సాదకబాదకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం కావాలి, ఇసుక, మట్టి అందుతుందా అడిగి తెలుసుకున్నారు. సిమెంట్, స్టీల్ తదితర సామాగ్రి గ్రూప్ గా ఏర్పడి, ఒకేచోట కొంటె తక్కువ ధరకు దొరుకుతుందని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 20 మండలాల నుండి ఒక్కో గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. పైలట్ గ్రామాల్లో 875 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ అన్నారు.మంజూరు ఇండ్లలో 568 ఇండ్లు పునాదుల స్థాయి, 442 బేస్మెంట్ పూర్తి, 70 ఇండ్లు రూఫ్ స్థాయి, 5 స్లాబ్ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. 420 మందికి చెల్లింపులు చేసినట్లు కలెక్టర్ అన్నారు.పునాది పూర్తయిన తర్వాత రూ. లక్ష, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత రూ. 1.25 లక్షలు, స్లాబ్ దశలో రూ. 1.75 లక్షలు, నిర్మాణం పూర్తిగా పూర్తయిన తర్వాత రూ. లక్ష లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తామని కలెక్టర్ అన్నారు. అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా డబ్బు ఇప్పించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ అన్నారు.

చిన్నగోపతి గ్రామంలో 52 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 43 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించినట్లు తెలిపారు. 5 ఇండ్లు రూఫ్ స్థాయి, 10 ఇండ్లు లేంటల్ స్థాయి, మిగతావి బేస్నెంట్ స్థాయిలో ఉన్నాయన్నారు. అధికారులు ఇండ్ల పురోగతిని నిరంతర పర్యవేక్షణ చేయాలని, లబ్ధిదారులకు ప్రతి దశలో ప్రభుత్వం నుండి సహకారం అందించాలని, తక్కువ ధరలో నాణ్యమైన నిర్మాణం చేపట్టేలా సలహాలు, సహకారం అందించాలని అన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమని, అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఇంచార్జ్ తహసీల్దార్ రాము, హౌజింగ్ డిఇ పి. సాయిరాం రెడ్డి, ఏఇ ఉమామహేశ్వర రావు, చిన్నగోపతి పంచాయతీ కార్యదర్శి జ్యోతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ సాగు పంటల ఆర్గానిక్ ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం.......

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఖమ్మంలో సహజ సిద్ధమైన ఉత్పత్తుల హెల్త్ మార్కెట్ ఏర్పాటు..
- రైతులు నేరుగా వినియోగదారులకు అమ్ముకునేలా ఏర్పాట్లు...
- అర్గానిక్ ఉత్పత్తులు అమ్మే వారికి, కొనుగోలుదారులకు లాభం వచ్చే విధంగా చర్యలు..
- వీడియోస్ కాలనీ సమీకృత మార్కెట్ లో ఆర్గానిక్ ఉత్పత్తుల కోసం మార్కెట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 19 (అక్షరంన్యూస్)

సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేసిన ఆర్గానిక్ ఉత్పత్తుల వినియోగం వల్ల ప్రజలకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం ఎన్ఎస్పీ రోడ్, వీడియోస్ కాలనీ లోని సమీకృత మార్కెట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిరుపయోగంగా ఉన్న నాన్ వెజ్ మార్కెట్ ను ఆర్గానిక్ ఉత్పత్తుల మార్కెట్ గా ఏర్పాటు చేసేందుకు అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. సహజ సిద్ధంగా పండించే పండ్లు, బియ్యం, పలు రకాలైన ఉత్పత్తులను విక్రయించేందుకు మార్కెట్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని, మార్కెట్ కు ఆకర్షణీయమైన రంగులు వేయాలని, రైతులకు స్టాల్స్ కేటాయించాలని, వివిధ రకాల సూచనలు చేస్తూ వారం, పది రోజులలోపు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి రసాయనాల వాడకాల ఉత్పత్తుల వలన ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, దళారులు లేకుండా రైతులు నేరుగా అమ్ముకునేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మన పూర్వీకులు చాలా ఆరోగ్యంగా ఉన్నారని, ఇప్పుడు ఉన్న కాలంలో మాత్రం మన ఆరోగ్యం తగ్గిపోతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సేంద్రీయ వ్యవసాయం ప్రస్తుతం చాలా అవసరమని అన్నారు. ఎరువులు, మందులు వాడకుండా పండించిన వ్యవసాయ పంటలు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. రైతులకు లాభం పెరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపడుతున్నాడమని అన్నారు. అర్గానిక్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, సరైన వేదిక కోసం ఖమ్మం జిల్లాలో వారం, పది రోజులలోపు ఆర్గానిక్ ఉత్పత్తులతో హెల్త్ మార్కెట్ ఏర్పాటు చేస్తామని, రైతులు నేరుగా వినియోగదారులకు అమ్ముకోవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీయుల్లా, మార్కెట్ కార్యదర్శి శ్వేత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్కిలాల వారి వివాహ వేడుకలో పాల్గొన్న టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 19 (అక్షరంన్యూస్)

పెనుబల్లి: మండలం లోని ఉప్పాల చిలక గ్రామం లో జరిగినటువంటి చెక్కిలాల మోహనరావు, విజయలక్ష్మి దంపతుల కుమారుని వివాహ వేడుక లో పాల్గొని వధువు, వరులను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



## మామిళ్ళపల్లి కృష్ణయ్య కి ఘన నివాళులు అర్పించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 19 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: కిష్టారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, కిష్టారం పిఎసిఎస్ చైర్మన్ మామిళ్ళపల్లి కృష్ణయ్య మృతి చెందగా వారి పార్థివ దేహానికి ఘన నివాళు లు ఆర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## గోపాలపేటలో ఉపాధి కూలీల నడుమ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు..

**నివాళులర్పించిన సీపీఎం నేత నల్లమోతు మోహన్ రావు..**





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 19/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని గోపాలపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీల నడుమ సీపీఎం పార్టీ వ్యవస్థాపకులు, పార్లమెంట్ తొలి ప్రతిపక్ష నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మోహన్ రావు మాట్లాడుతూ సిపిఎం పార్టీని స్థాపించి సమాజంలో వెనుకబడిన వర్గాల కోసం సుందరయ్య నిరంతరం పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ మెరుగైన సమాజం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేరసాని వెంకటేశ్వర్లు, రాయల వెంకటయ్య, పేరసాని సత్యనారాయణ, దొడ్డపిన్ని నాగేశ్వరరావు, కొమ్మినేని రాంబాబు, కొమ్మూరి గోపాలరావు, చెరుకుపల్లి వెంకటయ్య, ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం









- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **రాబోయే తరాలకు కేజీబీవీ విద్యార్థినులు రోల్ మోడల్ గా నిలవాలి..**
- **కొణిజెర్ల బస్వాపురం కేజీబీవి పాఠశాలలో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 19 (అక్షరంన్యూస్)

విద్యార్థినులలో ఉన్న నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం కొణిజెర్ల మండలం బస్వాపురం గ్రామంలోని కేజీబీవి పాఠశాలలో జిల్లాలోని కేజీబీవి విద్యార్థినులకు చేపట్టిన వేసవి శిక్షణా శిబిరంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కెజిబివి విద్యార్థినులచే రూపొందించిన పెయింటింగులు, ఆకర్షణీయమైన కాగితపు బొకేలు, వస్తువులను పరిశీలించి, విద్యార్థినులను అభినందించారు. విద్యార్థినులచే చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి అసమానతలు తగ్గాలంటే చదువు చాలా ముఖ్యమని, మన తల్లితండ్రులకు, పూర్వీకులకు చదువుకునే అవకాశం లేదని, ప్రస్తుతం మనకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మనం ఎక్కడ పుట్టాం, కులం, మతం, కుటుంబ స్థితిగతులు మన చేతిలో లేవని, మనం ఏం సాధిస్తామనేది మాత్రమే మన చేతిలో ఉందని అన్నారు.

మైండ్, బాడీ ఏకీకృతం చేసి కృషి చేస్తేనే విజయం సాధ్యం అవుతుందని, పేదలు పైకి రావాలంటే కేవలం చదువుతో మాత్రమే సాధ్యం అవుతుందని అన్నారు. ప్రతి విద్యార్థిలో మంచి టాలెంట్ ఉందని, సరైన సమయంలో కృషి చేస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. మొక్కకు సరైన సమయంలో నీరు పోయకుండా ఉంటే ఎలా ఎండిపోతుందో, జీవితం కూడా సరైన సమయంలో కృషి చేయకపోతే వృధా అవుతుందని అన్నారు.

జీవితంలో మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎన్ని ఆటంకాలు వచ్చినా పట్టుదలతో సాధించాలని, ఇతరులు అనే మాటలు ఎప్పుడూ పట్టించుకోవద్దని, ఎంతమంది మనల్ని నిరుత్సాహపరిచినా, ఎగతాళి చేసినా కూడా లక్ష్యం వైపు మాత్రం దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న వివక్ష పూర్తి స్థాయిలో తొలగించేలా కేజీబీవీ విద్యార్థినులంతా జీవితంలో గొప్ప విజయాలు సాధించాలని, రాబోయే రోజుల్లో ఆడపిల్లలకు, వారి తల్లిదండ్రులకు మీరంతా రోల్ మోడల్ లాగా ఎదగాలని అన్నారు. అనంతరం విద్యార్థినులు కేజీబీవి లలో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. విద్యార్థినులు చెప్పిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

10వ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించి, శాలువాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, కెజిబివి జిల్లా కోఆర్డినేటర్ తులసి, కెజిబివి ఎస్ఓ, కొనిజర్ల ఇంచార్జ్ తహసీల్దార్ రాము, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ - శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి సేవలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 19 (అక్షరంన్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని చింతల( మరం ) చెరువు కట్ట, గోవర్ధనగిరి కాలనీ నందు 13వ శతాబ్దంలో ప్రతిష్టించబడిన శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి ఆలయముకు ఒక ప్రత్యేకత ఉన్నది. మహాశివరాత్రి రోజు ఎక్కడ లేని విధంగా సాక్షాత్తు శివలింగంపై సూర్యకిరణాలు ప్రసరించబడటం ఒక విశిష్టమైన ప్రత్యేకత గా ఉన్నది. మొదట ధూప దీప నైవేద్యంతో మహెూజ్వలంగా వెలుగొంది నప్పటికీ, క్రమేపి కొంతకాలానికి సరైన బాధ్యతలు ఎవరూ తీసుకోకపోవడంతో శిథిలావస్థకు.చేరుకున్నది. ఆలయ నేటి ధర్మకర్త అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాసరావు యాదవ్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ విద్యారణ్య మహాభారతి స్వామి వారి పర్యవేక్షణలో ఆత్మలింగేశ్వర స్వామి జీర్ణోద్ధారణ కార్యక్రమం సందర్భంగా ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభమై19వ తేదీ వరకు అనగా నేటితోజీర్ణోద్ధరణ ప్రతిష్ట కుంభాభిషేక మహెూత్సవము లు నిర్వహించబడినవి. ఎంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా ఆత్మ లింగేశ్వర స్వామిని దర్శించుకుని, ఆలయ వైభవాన్ని ఘనతను ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న పూజారులచే తెలుసుకున్నారు. ఎంతో ఘన కీర్తి ఉన్న ఈ ఆలయము ఈరోజు ఒక యాదవ బిడ్డ చేత ఎన్నోవ్వయ ప్రయాసలకోర్చి ఈ కార్యక్రమం నిర్వహించబడటం చాలా గొప్ప విశేషమని అభినందించారు. ఈ కార్యక్రమంలో వల్లాల యాకయ్య పుట్ట ఉపేందర్, చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, కావేటి రమేష్, శివ యాదవ్, రాజలింగం రాజేందర్ యాదవ్ మరియు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు



# మహాభారతంలో కృష్ణుడి పాత్రచేయాలని ఉంది

## నటుడు జూనియర్ ఎన్టీఆర్ మనోగతం

జూనియర్ ఎన్టీఆర్ పెద్ద ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నాడు. దేవర మూవీతో మంచి హిట్ అందుకున్న ఆయన.. ఇప్పుడు ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో భారీ సినిమా చేస్తున్నాడు. డ్రాగన్ అనే పేరు పరిశీలనలో ఉంది. ప్రస్తుతానికి షూటింగ్ జరుగుతోంది. తర్వత దేవర–2, ఆ తర్వాత నెల్సన్ తో మూవీ ఉండొొచ్చు. ఎన్టీఆర్ అంటే నటనకు మారుపేరు. ఎలాంటి పాత్రలో అయినా ఒదిగిపోవడం ఆయనకు చాలా సులువు. ఎన్టీఆర్ నటనను ఎంతో మంది డైరెక్టర్లు మెచ్చుకున్నారు. ఇప్పటికే ఎన్నో వైవిధ్య భరితమైన పాత్రల్లో నటించి మెప్పించాడు ఎన్టీఆర్. అలాంటి నటన కనబరిచే ఎన్టీఆర్ డ్రీమ్ రోల్ ఏంటో చాలా మందికి తెలియదు. ఎన్టీఆర్ కు ఉన్న ఒకే ఒక్క డ్రీమ్ రోల్ మహాభారతంలో కృష్ణుడి పాత్ర చేయడం. ఆ విషయంలో గతంలో కూడా బయటపెట్టాడు ఎన్టీఆర్. దర్శక ధీరుడు రాజమౌళి మహాభారతం సినిమాను తీస్తానని గతంలోనే ప్రకటించాడు. కాకపోతే దానికి చాలా సమయం పడుతుందన్నాడు. ఒకవేళ జక్కన్న ఈ మూవీ తీస్తే అందులో ఎన్టీఆర్ డ్రీమ్ రోల్ లో నటిస్తాడేమో చూడాలి. ప్రస్తుతానికి ప్రశాంత్ నీల్ సినిమాతో ఫుల్ బిజీగా గడిపేస్తున్నాడు జూనియర్. మొన్ననే ట్రిబుల్ ఆర్ కాన్సర్ట్ లో పాల్గొని వచ్చాడు. ఇప్పుడు కర్ణాటకలో డ్రాగన్ షూటింగ్ లో పాల్గొంటు–న్నాడు.



## రాజ్-సమంతల వ్యవహారం


**ఆసక్తి రేపుతోన్న రాజ్ భార్య పోస్ట్**



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి రోజుకో న్యూస్ వైరల్ అవుతూనే ఉంది. మూవీస్ విషయం పక్కన పెడితే ఎక్కువగా తన వ్యక్తిగత విషయాలు ఏదో ఓ రూమర్ వినిపిస్తూనే ఉన్నాయి. ఇక సామ్ రెండో పెళ్లికి సిద్ధమైనట్లు, దర్శకుడు రాజ్ నిడిమోరుతో ఆమె ప్రేమలో పడిందని, గత కొంతకాలంగా ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారంటూ బాలీవుడ్, టాలీవుడ్ మీడియాలో వరుస వార్తలు ప్రచారం అవుతున్నాయి. సమంత ఎక్కడ ఉంటే అక్కడ రాజ్ ఉంటున్నాడు.దీంతో నెట్టింట ఎక్కడ చూసినా వీరిద్దరి గురించే విపరీతంగా చర్చ నడుస్తోంది. ఈ రూమర్స్‌పై సమంతగానీ, రాజ్ గానీ ప్రత్యక్షంగా స్పందించలేదు.కానీ రాజ్ నిడిమోరు భార్య శ్యామలి దే పెడుతున్న పోస్టులు చర్చకు దారితీస్తున్నాయి. తాజాగా ఆమె పెట్టిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. 'మంచి కర్మను సృష్టించండి. ప్రజలకు సాయం చేయండి. అందరితో న్యాయంగా వ్యవహరించండి' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్టు పెట్టింది. అంతకు ముందు 'నా గురించి మాట్లాడే వారికి.. నా తరఫున మాట్లాడేవారికి.. నేను చెప్పేది వినేవారికి.. నా గురించి వార్తలు వినేవారికి.. నా గురించి రాసే వారికి.. నా కోసం ఆలోచించే వారందరికీ దేవుడు ఆశీర్వాదం, ప్రేమ ఉండాలని కోరుకుంటున్నా' అనే పోస్ట్‌ను ఆమె షేర్ చేసింది. మొన్నటి వరకు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా లేని శ్యామలి, సామ్–రాజ్ డేటింగ్ రూమర్స్ మొదలైనకానుండే సడన్ గా పోస్టులు పెడుతుంది. దీంతో ఆమెవీరిద్దరినిఉద్దేశించేపెడుతున్నట్లు–గా కామెంట్స్ వినిపిస్తున్నాయి.

## థియేటర్ యజమాన్యాలతో ఎగ్జిబిటర్ల విభేదాలు

**జూన్ 1నుంచి థియేటర్ల బంద్ ఆలోచన**



తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేయాలని సినీ ఎగ్జిబిటర్లు నిర్ణయించారు. రెంటల్ బేసిస్‌లో సినిమాలు ప్రదర్శించలేకపోవడంతో ఎగ్జిబిటర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. తమకు పర్సంటేజీ రూపంలో చెల్లిస్తేనే సినిమాలు ప్రదర్శిస్తామని ఎగ్జిబిటర్లు స్పష్టం చేశారు. తెలుగు ఫిలిం ఛాంబర్‌లో ఆదివారం ఏర్పాటు–చేసిన సమావేశానికి నిర్మాతలు దిల్ రాజు, సురేశ్ బాబుతోపాటు–60 మంది ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. చాలా రోజులుగా పర్సంటేజీలపై ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లకు మధ్య చర్చ నడుస్తోంది. రెంటల్ పద్ధతిలో సినిమాలు ప్రదర్శించడం సాధ్యం కాదని ఓ వైపు ఎగ్జిబిటర్లు అంటుండగా.. మరోవైపు వారికి పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్ట్రిబ్యూటర్లు అంటున్నారు. ఈ వ్యవహారం నిర్మాతలకు ఇబ్బందిగా మారుతోంది. ఈ క్రమంలో ఎగ్జిబిటర్ల జాయింట్ మీటింగ్‌లో పర్సంటేజీ, ప్రభుత్వ విధానాలపై చర్చించారు. నిర్మాతలకు ఇందుకు సంబంధించిన ఓ లేఖ రాయాలని సమావేశంలో తీర్మానించారు.

## బాలనటుడు భరత్‌కు మాతృవియోగం

టాలీవుడ్ నటుడు, చైల్డ్ ఆర్టిస్ట్ మాస్టర్ భరత్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి కమలహాసిని ఆదివారం రాత్రి చెన్నైలో గుండెపోటుతో మరణించారు. ఆమె అకాల మరణంతో భరత్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఈ నేపథ్యంలో సినీ ప్రముఖులు, సన్నిహితులు ఆయనకు ఫోన్ చేసి ధైర్యం చెబుతున్నారు. బాల నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న భరత్.. ప్రస్తుతం పలు చిత్రాల్లో కీలక పాత్రల్లో నటిస్తూ మెప్పిస్తున్నారు.తెలుగులో అంజి సినిమాతో కెరీర్ ప్రారంభించాడు. రెడీ, ఢీ, దూకుడు, హ్యాపీ, దేనికైనా రెడీ ఇలా తెలుగు, తమిళ భాషల్లో వందకుపైగా సినిమాల్లో నడించాడు. రెడీ, బిందాస్ సినిమాల్లో నటనకుగాను నంది అవార్డులు అందుకున్నాడు.

## కీలక మ్యాచ్‌లో ఓడిపోయిన లక్నో

### ప్లే ఆఫ్స్ రేసు నుంచి ఔట్



లక్నో, మే 19: హైదరాబాద్ ఎట్టకేలకు గెలిచింది. సోమవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 200o స్కోరును ఛేజ్ చేసి విజయం సాధించింది. 206 పరుగులను ఇంకా 10 బంతులు మిగిలుండగానే ఛేదించి 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ గెలవడంతో లక్నో ప్లే ఆఫ్స్ ఆశలు గల్లంతయ్యాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 205 పరుగుల భారీ స్కోరు చేసింది. 205 పరుగుల లక్ష్యఛేదనతో బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ అలవోకగా విజయం సాధించింది. రెగ్యులర్ ఓపెనర్ హెడ్‌కు కరోనా సోకడంతో అతడి స్థానంలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన అథర్వ తైడే (13) వరుస ఫోర్లతో ఊపుమీదున్నట్టు కనిపించినా నిరాశపరిచాడు. ఇక మరో ఓపెనర్ అభిషేక్ శర్మ లక్నో బౌలర్లను షేక్ ఆడించాడు. అభిషేక్ దెబ్బకు 200o స్కోరు కూడా చిన్నబోయింది. అభిషేక్‌కు తోడు, ఇషాన్ కిషన్, క్లాసెన్, కమిందు కూడా బ్యాట్లు ఝులిపించడంతో హైదరాబాద్‌కు గెలుపు నల్లేరు మీద నడకలా మారింది.

## కాళేశ్వరం త్రివేణి సంగమం సరస్వతి పుష్కరాలలో సతీసమేశంగా పుష్కర స్నాన చేసిన ప్రభుత్వ విఫ్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 19 /వైరా (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహదేవ్‌పూర్ మండలం, కాళేశ్వరంలో ఈ నెల 15 నుంచి 26వ తేదీ వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. బృహస్పతి మిథునరాశి లోకి ప్రవేశించినప్పటి నుండి 12 రోజులు పాటు ఆచరిస్తారు. ఇచ్చట గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది ప్రవహించడం వల్ల త్రివేణి సంగమంలో సరస్వతి పుష్కరాలు తొలి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది లిగౌరవ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ గారులి వివరించినారు ఈ సందర్భంగా వారు సతీసమేతంగా పుష్కర స్నానం చేసి దైవ దర్శనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఆ స్వామివారి సన్నిధిలో వైరా నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో కలకాలం ఉండాలని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాట్లను పరిశీలించి ఏర్పాట్లు చాలా మంచిగా ఉన్నాయని అధికారులను ప్రశంసించినారు ఈ యొక్క పుష్కర స్నానం ప్రతి ఒక్కరు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609